रजिस्ट्री सं डी—२२१
Registered No. D-221
రిజిస్ట్రీ సంఖ్య డి--221

मूल्य रु 5.00 पैसे
[Price Rs. 5.00 Paise,
మూల్యము : రూ. 5.00 పైసలు

# भारत का राजपत्र
# The Gazette of India
# భారత రాజపత్రము

असाधारण
EXTRAORDINARY
అసాధారణ

भाग XVI अनुभाग 1
Part XVI Section 1
భాగము XVI అనుభాగము 1

प्राधिकार से प्रकाशित
PUBLISHED BY AUTHORITY
ప్రాధికారము ద్వారా ప్రచురింపబడినది

| | | | | |
|---|---|---|---|---|
| सं १<br>No. 1<br>సంఖ్య 1 | नई दिल्ली<br>New Delhi<br>న్యూఢిల్లీ | बुधवार<br>Wednesday<br>బుధవారము | ४ मे/२३ चैत्र<br>4 May, 2011/ 23 Chaitra<br>4 మే, 2011/23 చైత్ర | संण्ड १८<br>Vol. 18<br>సంపుటము 18 |

## MINISTRY OF LAW AND JUSTICE
## (LEGISLATIVE DEPARTMENT)

New Delhi, 8th December, 2010/Chaitra, 1932 Vikruthi.

The Translation in Telugu of the following Acts namely:-

(1) The Payment of Bonus Act, 1965 [Act No.21 of 1965] (2) The Passports Act, 1967 [Act No. 15 of 1967] and (3) The Delimitation Act, 2002 [Act No.33 of 2002] are hereby published under the authority of the President and shall be deemed to be the Authoritative Texts thereof in Telugu under Clause (a) of Section 2 of the Authoritative Texts (Central Laws) Act, 1973 (Act 50 of 1973).

## శాసన మరియు న్యాయపాలన మంత్రిత్వ శాఖ

### (శాసన నిర్మాణ విభాగము)

ఈ క్రింది చట్టములు, అనగా,

(1) బోనసు చెల్లింపు చట్టము, 1965 (1965లోని 21వ చట్టము) (2) పాస్ పోర్టుల చట్టము, 1967 (1967లోని 15వ చట్టము) మరియు (3) పరిసీమన చట్టము, 2002 (2002లోని 33వ చట్టము)ల యొక్క తెలుగు అనువాదములను రాష్ట్రపతి ప్రాధికారము క్రింద ఇందుమూలముగా ప్రచురించడమైనది. ఆ చట్టములకు గల ఈ అనువాదములను ప్రాధికృత పాఠముల (కేంద్ర శాసనముల) చట్టము 1973 (1973లోని 50వ చట్టము) యొక్క 2వ పరిచ్ఛేదములోని ఖండము (ఏ) క్రింద, ప్రాధికృత తెలుగు పాఠములైనట్లు భావించవలెను.

# బోనసు చెల్లింపు చట్టము, 1965

(1965లో 21వ చట్టము)

(25 సెప్టెంబరు, 1965)

కొన్ని స్థాపనలలో నియోగింపబడిన వ్యక్తులకు లాభాల ప్రాతిపదికప్పైగాని ఉత్పత్తి లేక ఉత్పాదకత ప్రాతిపదికప్పైగాని బోనసు చెల్లించుటకొరకు మరియు దానికి సంబంధించిన విషయముల కొరకు నిబంధనలు చేయుటకైన చట్టము.

భారత గణరాజ్యము యొక్క పదహారవ సంవత్సరములో పార్లమెంటుచే ఈ క్రింది విధముగా శాసనము చేయడమైనది:-

1. (1) ఈ చట్టమును బోనసు చెల్లింపు చట్టము, 1965 అని పేర్కొన వచ్చును. సంగ్రహనామము, విస్తరణ మరియు వర్తింపు.

(2) ఇది యావద్భారత దేశమునకు విస్తరించును;

(3) ఈ చట్టములో నిబంధనలు వేరు విధముగా ఉన్ననే తప్ప, ఇది—

(ఎ) ప్రతి ఫ్యాక్టరీకి,

(బి) లెక్క సంవత్సరములో ఏ దినముననైనను ఇరువది లేక అంత కెక్కువ మంది వ్యక్తులు నియోగింపబడిన ప్రతి ఇతర స్థాపనకు వర్తించును:

అయితే, సముచిత ప్రభుత్వము రాజపత్రములో అధిసూచన ద్వారా అందు నిర్దిష్టపరచినట్టి లెక్క సంవత్సరము నుండి ఫ్యాక్టరీల చట్టము, 1948 యొక్క 2వ పరిచ్ఛేదపు ఖండము (ఎం) లోని ఉప-ఖండము (ii) యొక్క భావపరిధిలో ఫ్యాక్టరీ అయిన స్థాపనలోపాటు ఇరువదికిలోపుగ వ్యక్తులను నియోగించు ఏదేని స్థాపనకు లేక ఏదేని కోవకుచెందిన స్థాపనలకు ఈ చట్టపు నిబంధనలను వర్తింపజేయు తమ ఉద్దేశమును గూర్చి రెండు మాసములకు తక్కువ కాకుండ నోటీసునిచ్చిన పిమ్మట ఈ చట్టపు నిబంధనలను వర్తింపజేయవచ్చును. అయినప్పటికిని అట్లు నిర్దిష్టపరచిన వ్యక్తుల సంఖ్య ఏ సందర్భములోనైనను పదికి తక్కువ ఉండరాదు. 1948 లోని 63.

(4) ఈ చట్టములో నిబంధనలు వేరువిధముగా ఉన్ననే తప్ప – ఈ చట్టము వర్తించునట్టి ఏదేని ఫ్యాక్టరీకి లేక ఇతర స్థాపనకు సంబంధించి, ఈ చట్టపు నిబంధనలు, 1964వ సంవత్సరములో ఏదేని దినమున ప్రారంభమగు లెక్క సంవత్సరము విషయమున మరియు తరువాతి ప్రతియొక లెక్క సంవత్సరము విషయమున ప్రభావము కలిగియుండును:

అయితే జమ్మూ-కాశ్మీరు రాజ్యమునకు సంబంధించి 1964వ సంవత్సరములో ఏదేని దినమున ప్రారంభమగు లెక్కసంవత్సరము మరియు తరువాతి ప్రతియొక లెక్కసంవత్సరమును గూర్చిన నిర్దేశము, 1968వ సంవత్సరములో ఏదేని దినమున ప్రారంభమగు లెక్కసంవత్సరము మరియు తరువాతి ప్రతియొక లెక్క సంవత్సరమును గూర్చిన నిర్దేశమైనట్లుగా అన్వయించవలెను.

అంతేకాక ఉపపరిచ్ఛేదము (3)కు గల వినాయింపు క్రింద అధిసూచన జారీచేయుట ద్వారా ఏదేని స్థాపనకు లేక ఏదేని కోవకుచెందిన స్థాపనలకు ఈ చట్టపు నిబంధనలు వర్తింపజేయబడినపుడు, సందర్భానుసారముగ, 1964వ సంవత్సరములో ఏదేని దినమున ప్రారంభమగు లెక్కసంవత్సరమునకు మరియు తరువాత ప్రతియొక లెక్కసంవత్సరమునకు గల నిర్దేశము, లేక 1968వ సంవత్సరములో ఏదేని దినమున ప్రారంభమగు లెక్కసంవత్సరమునకు మరియు తరువాతి ప్రతియొక లెక్కసంవత్సరమునకు గల నిర్దేశము అట్టి స్థాపనకు లేక అట్టి కోవకు చెందిన స్థాపనలకు సంబంధించి, ఆ అధిసూచనలో నిర్దిష్టపరచిన లెక్కసంవత్సరమునకు మరియు ప్రతియొక తరువాత లెక్కసంవత్సరమునకు గల నిర్దేశమైనట్లుగా అన్వయించవలెను.

(5) ఈ చట్టము వర్తించు ఏదేని స్థాపన, అందు నియోగించబడిన వ్యక్తుల సంఖ్య ఇరువది మందికి లేక సందర్భానుసారముగ, ఉపపరిచ్ఛేదము (3)కు గల వినాయింపు క్రింద జారీచేయబడిన అధిసూచనలో నిర్దిష్టపరచిన సంఖ్యకు తక్కువ ఉన్నప్పటికినీ, ఈ చట్టపు వర్తింపు కొనసాగుచుండును.

నిర్వచనములు. 2. ఈ చట్టములో సందర్భమునుబట్టి అర్థము వేరుగా నున్ననే తప్ప,—

(1) "లెక్కసంవత్సరము" అనగా—

(i) ఏదేని కార్పొరేషను విషయములో, కార్పొరేషను పుస్తకములు, లెక్కలు సరిచూచి పూర్తిచేయవలసినట్టి దినమున అంతమగు సంవత్సరమని అర్థము;

(ii) ఏదేని కంపెనీ విషయములో, ఏ కాలావధికి సంబంధించి, కంపెనీ యొక్క ఏదేని లాభనష్టముల లెక్కలు దాని సాధారణ వార్షిక సమావేశము సమక్షమున ఉంచబడునో ఆ కాలావధి ఒక సంవత్సరమైనను కాకున్నను, ఆ కాలావధి అని అర్థము;

(iii) ఏదేని ఇతర సందర్భములో—

(ఎ) ఏప్రిల్ మొదటి దినమున ప్రారంభమగు సంవత్సరము, లేక

(బి) స్థాపన నియామకుడు నిర్వహించు స్థాపన లెక్కలు, మార్చి 31వ దినమున కాక ఏదేని ఇతర దినమున లెక్కలు అవి సరిచూచి పూర్తిచేయబడినచో నియామకుని అభిమతానుసారము లెక్కలు అట్లు సరిచూచి పూర్తిచేయబడినట్టి దినమున అంతమగు సంవత్సరము అని అర్థము:

అయితే ఈ ఉప-ఖండము యొక్క పేరా (బి) క్రింద నియామకుడు ఒకసారి తెలిపిన అభిమతమును, విహిత ప్రాధికారి యొక్క లిఖితపూర్వక పూర్వానుమతితోను, ఆ ప్రాధికారి సబబని తలచునట్టి షరతులపైనను తప్ప, మరల తెలుపరాదు.

(2) "వ్యవసాయ ఆదాయము" అను పదము ఆదాయపు పన్ను చట్టములో దానికి ఏ అర్థము కలదో ఆ అర్థమునే కలిగియుండును;

(3) "వ్యవసాయ ఆదాయపు పన్ను శాసనము" అనగా, వ్యవసాయ ఆదాయముపై పన్ను విధింపునకు సంబంధించి తత్సమయమున అమలునందున్న ఏదేని శాసనము అని అర్థము;

(4) "కేటాయింపదగిన మిగులు" అనగా---

(ఎ) ఆదాయపు పన్ను చట్టములోని 194వ పరిచ్ఛేదపు నిబంధనల ననుసరించి కంపెనీ లాభముల నుండి చెల్లింపదగిన లాభాంశములను భారతదేశములో ప్రఖ్యానించి చెల్లించుటకొరకు ఆ చట్టము క్రింద విహితపరచబడిన ఏర్పాట్లను చేయనట్టి (బ్యాంకింగు కంపెనీకానట్టి) కంపెనీ నియామకుని విషయమున ఏదేని లెక్కసంవత్సరములో ఉపలభ్యమైన మిగులులో అరువది ఏడు శాతమని అర్థము;

(బి). ఏదేని ఇతర కేసులో అట్లు ఉపలభ్యమగు మిగులులో అరవై శాతమని అర్థము;

(5) "సముచిత ప్రభుత్వము" అనగా---

(i) పారిశ్రామిక వివాదముల చట్టము, 1947 క్రింద సముచిత 1947 లోని 14;
ప్రభుత్వము కేంద్ర ప్రభుత్వమైనట్టి స్థాపన విషయమున కేంద్ర ప్రభుత్వ
మనియు;

(ii) ఏదేని ఇతర స్థాపన విషయమున అట్టి ఇతర స్థాపన ఉన్నట్టి రాజ్య ప్రభుత్వమనియు,

అర్థము.

(6) "ఉపలభ్యమైన మిగులు" అనగా 5వ పరిచ్ఛేదము క్రింద సంగణన చేయబడిన ఉపలభ్యమైన మిగులు అని అర్థము;

(7) "అధినిర్ణయము" అనగా ఏదేని పారిశ్రామిక వివాదముపై లేక దానికి
సంబంధించిన ఏదేని ప్రశ్నపై పారిశ్రామిక వివాదముల చట్టము, 1947 క్రింద 1947 లోని 14;
ఏర్పాటు చేయబడిన ఏదేని శ్రామిక న్యాయస్థానము, పారిశ్రామిక ట్రిబ్యునలు లేక
జాతీయ ట్రిబ్యునలు యొక్క లేక పారిశ్రామిక వివాదముల దర్యాప్తు మరియు
పరిష్కారమునకు సంబంధించి రాజ్యములో అమలునందున్న ఏదేని శాసనము క్రింద
ఏర్పాటు చేయబడిన ఏదేని ఇతర ప్రాధికార సంస్థయొక్క మధ్యకాలీన లేక అంతిమ
నిర్ధారణ అని అర్థము. మరియు ఈ పదపరిధియందు ఆ చట్టము యొక్క 10-ఎ
పరిచ్ఛేదము క్రింద లేక ఆ శాసనము క్రింద చేయబడిన మధ్యవర్తిత్వ
అధినిర్ణయము చేరియుండును;

(8) "బ్యాంకింగ్ కంపెనీ" అనగా బ్యాంకింగ్ కంపెనీల చట్టము, 1949 1949 లోని 10;
లోని 5వ పరిచ్ఛేదములో నిర్వచింపబడినట్లుగా బ్యాంకింగ్ కంపెనీ అని అర్థము,
మరియు ఈ పదపరిధిలో భారత స్టేట్ బ్యాంక్, భారత స్టేట్ బ్యాంకు (అనుబంధ
బ్యాంకుల) చట్టము, 1959లో నిర్వచింపబడినట్లు ఏదేని అనుబంధ బ్యాంకు, 1959 లోని 38;
బ్యాంకింగ్ కంపెనీల (వ్యవస్థాపనల ఆర్జన మరియు బదిలీల) చట్టము, 1970కి 1970 లోని 5;
గల మొదటి అనుసూచిలో నిర్దిష్టపరచిన ఏదేని తత్‌స్థానములోనున్న నూతన
బ్యాంకు, బ్యాంకింగ్ కంపెనీల (వ్యవస్థాపనల ఆర్జన మరియు బదిలీ) చట్టము,
1980 లోని 3వ పరిచ్ఛేదము క్రింద ఏర్పాటు చేయబడిన తత్‌స్థానములోనున్న ఏదేని 1980లోని 66
నూతన బ్యాంకు, భారత రిజర్వు బ్యాంక్ చట్టము, 1934 లోని 2వ పరిచ్ఛేదపు 1934 లోని 2;
ఖండము (బి i)లో నిర్వచింపబడినట్లుగా ఏదేని సహకార బ్యాంకు మరియు కేంద్ర
ప్రభుత్వముచే ఈ విషయమున అధిసూచించబడిన ఏదేని ఇతర బ్యాంకింగు సంస్థ
చేరియుండును;

1956 లోని 1. (9) "కంపెనీ" అనగా కంపెనీల చట్టము, 1956 లోని 3వ పరిచ్ఛేదములో నిర్వచింపబడినట్లుగా ఏదేని కంపెనీ అని అర్థము మరియు ఈ పదపరిధి యందు ఆ చట్టముయొక్క 591వ పరిచ్ఛేదపు భావపరిధిలో విదేశీ కంపెనీ చేరి యుండును;

(10) "సహకార సంఘము" అనగా సహకార సంఘముల చట్టము,
1912 లోని 2. 1912 క్రింద గాని లేక సహకార సంఘములకు సంబంధించి ఏదేని రాజ్యములో తత్సమయమున అమలునందున్న ఏదేని ఇతర శాసనము క్రింద గాని రిజిస్టరైన లేక రిజిస్టరైనట్లు భావించబడిన సంఘము అని అర్థము;

(11) "కార్పొరేషను" అనగా ఏదేని కేంద్ర, ప్రొవిన్షియల్ లేక రాజ్య చట్టము క్రింద స్థాపించబడిన ఏదేని నిగమనికాయము అని అర్థము, కాని ఈ పదపరిధియందు కంపెనీ లేక సహకార సంఘము చేరియుండవు;

(12) "ప్రత్యక్ష పన్ను" అనగా—

(ఎ) (i) ఆదాయపు పన్ను చట్టము;

1963 లోని 14. (ii) (సూపర్) అధిలాభముల పన్ను చట్టము, 1963;

(iii) కంపెనీల (లాభముల) అధికపన్ను (సర్‌టాక్స్) చట్టము,
1964 లోని 7. 1964;

(iv) వ్యవసాయ ఆదాయపు పన్ను శాసనము

క్రింద విధించదగు ఏదేని పన్ను అని అర్థము; మరియు

(బి) ఏ ఇతర పన్ను స్వభావమును లేక భారవ్యాప్తిని దృష్టి యందుంచుకొని ఈ చట్ట ప్రయోజనముల కొరకై కేంద్ర ప్రభుత్వము రాజపత్రములో అధిసూచన ద్వారా ప్రత్యక్ష పన్నుగ ప్రఖ్యానించునో ఆ ఇతర పన్ను అని అర్థము;

(13) "ఉద్యోగి" అనగా ఏదేని పరిశ్రమలో ఏదేని కౌశలముతో కూడిన దైనను, లేనిదైనను, శారీరక శ్రమతోకూడినదైనను పర్యవేక్షక, నిర్వాహక, పరిపాలక, సాంకేతిక లేక గుమాస్తా సంబంధమైనదైనను కిరాయకు లేక పారితోషికమునకు పనిచేయుటకై ఉద్యోగపు నిబంధనలు అభివ్యక్తమైనవైనను లేక గర్భితమైనవైనను మాసమునకు పదివేల రూపాయలకు మించని జీతము లేక వేతనముపై నియోగింపబడిన (శిక్షణార్థి (అప్రెంటిసు) కానట్టి) ఎవరేని వ్యక్తి అని అర్థము;

(14) "నియామకుడు" అను పదపరిధియందు—

(i) ఫ్యాక్టరీ అయినట్టి స్థాపన విషయమున, దాని సొంతదారు లేక అక్రమణదారు యొక్క ఏజెంటు, మృతుడైన సొంతదారు లేక అక్రమణదారు యొక్క శాసనిక ప్రతినిధితోపాటు ఫ్యాక్టరీ సొంతదారు లేక అక్రమణదారు మరియు ఎవరేని
1948 లోని 63. వ్యక్తి ఫ్యాక్టరీల చట్టము, 1948 లోని 7వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1) యొక్క ఖండము (ఎఫ్) క్రింద ఫ్యాక్టరీ మేనేజరుగ పేర్కొనబడినచో అట్లు పేర్కొనబడిన వ్యక్తి చేరియుండును; మరియు

(ii) ఏదేని ఇతర స్థాపన విషయమున, దాని కార్యకలాపములపై అంతిమ నియంత్రణ కలిగియున్నట్టి వ్యక్తి లేక ప్రాధికారి చేరియుండును మరియు సదరు కార్యకలాపములు ఎవరేని మేనేజరుకు, మేనేజింగు డైరెక్టరుకు లేక మేనేజింగ్ ఏజెంటుకు అప్పగించబడినచో అట్టి మేనేజరు, మేనేజింగ్ డైరెక్టరు లేక మేనేజింగ్ ఏజెంటు చేరియుండును;

(15) "ప్రైవేటు సెక్టరులో స్థాపన" అనగా పబ్లిక్ సెక్టరులోని స్థాపన కానట్టి ఏదేని ఇతర స్థాపన అని అర్థము;

(16) "పబ్లిక్ సెక్టరులోని స్థాపన" అనగా—

(ఎ) కంపెనీల చట్టము, 1956 లోని 617వ పరిచ్ఛేదంలో నిర్వచింప బడినట్లుగా ప్రభుత్వ కంపెనీకి; 1956 లోని 1.

(బి) (i) ప్రభుత్వమునకు; లేక

(ii) భారత రిజర్వుబ్యాంకు; లేక

(iii) ప్రభుత్వమునకు లేక భారత రిజర్వుబ్యాంకుకు చెందిన ఏదేని కార్పొరేషనుకు—

ఏ కార్పొరేషనులో వాటికి నలుబది శాతమునకు తక్కువకాకుండా మూలధనము (ఒకటిగా గాని లేక కలిసిగాని) కలదో అట్టి కార్పొరేషనుకు, చెంది, దాని నియంత్రణలోనున్న, లేక నిర్వహణలోనున్న స్థాపన అని అర్థము;

(17) "ఫ్యాక్టరీ" అను పదము ఫ్యాక్టరీల చట్టము, 1948 లోని 2వ పరిచ్ఛేదపు ఖండము (ఎమ్)లో దానికి ఏ అర్థముకలదో ఆ అర్థమునే కలిగి యుండును; 1948 లోని 63.

(18) "స్థూల లాభములు" అనగా 4వ పరిచ్ఛేదము క్రింద లెక్కకట్ట బడిన స్థూల లాభములు అని అర్థము;

(19) "ఆదాయపు పన్ను చట్టము" అనగా ఆదాయపు పన్ను చట్టము, 1961 అని అర్థము; 1961 లోని 43.

(20) "విహిత" అనగా ఈ చట్టము క్రింద చేసిన నియమముల ద్వారా విహితపరచబడిన అని అర్థము;

(21) "జీతము లేక వేతనము" అనగా అభివ్యక్తమైనదైనను గర్భితమైన దైనను ఉద్యోగపు నిబంధనలను నెరవేర్చినచో, అట్టి ఉద్యోగములో నియోగింపబడిన ఉద్యోగికి అతని ఉద్యోగము విషయములో లేక అట్టి ఉద్యోగములో చేసిన పని విషయములో చెల్లించవలసినట్టి (అదనపు కాలపు పని విషయమున చెల్లించు ప్రతిమూల్యము కానట్టి) ఏదేని డబ్బు రూపములో తెలుపుటకు వీలున్న ఏదేని ప్రతిమూల్యమంతయు అని అర్థము. ఈ పదపరిధియందు కరువు బత్తెము (అనగా జీవన వ్యయములో పెరుగుదలకు సంబంధించి ఉద్యోగికి చెల్లింపదగు నగదు చెల్లింపులన్నియు అవి ఏ పేరుతో పిలువబడినప్పటికిని)- చేరియుండును. కాని ఇందులో ఈ క్రిందివి చేరియుండవు—

(i) ఉద్యోగి తత్సమయమున హక్కుకలిగియున్న ఏదేని ఇతర బత్తెము;

(ii) ఏదేని గృహవసతి లేక లైటు, నీటి సరఫరా, వైద్య పరిచర్యల ఏర్పాటు యొక్క లేక ఇతర సదుపాయము లేక ఏదేని సేవయొక్క లేక ఏదేని తగ్గింపు ధరకు సరఫరాచేయు ఆహార ధాన్యముల లేక ఇతర వస్తువుల యొక్క విలువ;

(iii) ఏదేని ప్రయాణపు రాయితీ;

(iv) ఏదేని బోనసు (ప్రోత్సాహక, ఉత్పాదన మరియు హాజరీ బోనసు);

(v) ఏదేని పింఛను నిధికిగాని భవిష్యనిధికిగాని ఉద్యోగి మేలుకొరకు గాని నియామకుడు తత్సమయమున అమలునందున్న ఏదేని శాసనము క్రింద చెల్లించిన లేక చెల్లింపదగిన ఏదేని అభిదాయము;

(vi) ఉద్యోగికి చెల్లింపదగిన *పరివేతన నష్టపరిహారము లేక ఏదేని గ్రాట్యుటీ లేక ఇతర పదవీ విరమణ లాభము లేక అతనికి చెల్లించెడు ఏదేని *అనుగ్రహపూర్వకమైన చెల్లింపు;

(vii) ఉద్యోగికి చెల్లింపదగిన ఏదేని కమీషను;

విశదీకరణ:- ఉద్యోగికి చెల్లింపదగిన మొత్తము జీతము లేక వేతనమునకు లేక అందలి భాగమునకు బదులుగా, నియామకుడు ఉచిత ఆహార బత్తెమును లేక ఉచిత ఆహారమును అతనికి ఒసగినచో, అట్టి ఆహార బత్తెము లేక అట్టి ఆహారపు విలువను, ఈ ఖండము నిమిత్తము, అట్టి ఉద్యోగి జీతము లేక వేతనములోని భాగముగా భావింపవలెను;

1947 లోని 14. (22) ఈ చట్టములో ఉపయోగింపబడి నిర్వచింపబడక పారిశ్రామిక వివాదముల చట్టము, 1947లో నిర్వచింపబడిన పదములు మరియు పదబంధములు ఆ చట్టములో వాటికి క్రమముగా ఏ అర్థముకలదో ఆ అర్థమునే కలిగియుండును.

స్థాపనంలో, విభాగములు, వ్యవస్థాపనలు మరియు శాఖలు చేరియుండుట.

3. ఏదేని స్థాపన, వివిధ విభాగములు లేక వ్యవస్థాపనలతో కూడియున్న యెడల లేక శాఖలను కలిగియున్నయెడల అవి ఒకే స్థలములో ఉన్నను లేక వేరువేరు స్థలములలో ఉన్నను అట్టి విభాగములు లేక వ్యవస్థాపనలు లేక శాఖలన్నియు ఈ చట్టము క్రింద బోనసును సంగణనచేయు నిమిత్తము ఒకే స్థాపనలోని భాగములైనట్లు భావింపబడవలెను:

అయితే, ఏదేని లెక్కసంవత్సరము కొరకు అట్టి విభాగము లేక వ్యవస్థాపన లేక శాఖకు సంబంధించి, ప్రత్యేక బ్యాలెన్సుషీటును, లాభనష్టముల లెక్కలను తయారుచేసి నిర్వహించినయెడల అప్పుడు అట్టి విభాగము లేక వ్యవస్థాపన లేక శాఖ ఆ లెక్కసంవత్సరము ప్రారంభమగుటకు అవ్యవహితపూర్వము, బోనసును సంగణనచేయు నిమిత్తము స్థాపనలో భాగమైనట్లు భావించబడిననే తప్ప, అట్టి విభాగము లేక వ్యవస్థాపన లేక శాఖ, ఆ సంవత్సరము కొరకు ఈ చట్టము క్రింద బోనసును సంగణనచేయుట కొరకై ప్రత్యేక స్థాపనగా భావించబడవలెను.

స్థూల లాభముల సంగణన.

4. ఏదేని లెక్క సంవత్సరము విషయమున స్థాపన నుండి ఒక నియామకుడు పొందిన స్థూల లాభములు—

*రిట్రెంచ్‌మెంటు. *ఎక్స్‌గ్రేషియా.

(ఎ) బ్యాంకింగ్ కంపెనీ సందర్భములో, మొదటి అనుసూచిలో నిర్దిష్ట పరచిన రీతిలో లెక్కకట్టబడవలెను;

(బి) ఏదేని ఇతర సందర్భములో – రెండవ అనుసూచిలో నిర్దిష్టపరచిన రీతిలో లెక్కకట్టబడవలెను;

5. ఏదేని లెక్కసంవత్సరము విషయమున ఉపలభ్యమైన మిగులు, 6వ పరిచ్ఛేదములో నిర్దేశించిన మొకమును దాని నుండి పట్టుకొనిన తరువాత ఆ సంవత్సరమునకు స్థూల లాభమైయుండును: ఉపలభ్యమైన మిగులుయొక్క సంగణన.

అయితే 1968వ సంవత్సరములో ఏదేని దినమున ప్రారంభమగు లెక్క సంవత్సరము విషయమున మరియు ఆ తరువాతి ప్రతియొక సంవత్సరము విషయమున ఉపలభ్యమైన మిగులు, ఈ క్రింది వాటి సగటు మొత్తమై యుండవలెను;

(ఎ) ఆ లెక్క సంవత్సరమునకు 6వ పరిచ్ఛేదములో నిర్దేశించిన మొకమును దాని నుండి పట్టుకొనిన తరువాత స్థూల లాభములు; మరియు

(బి) (i) అవ్యవహితపూర్వవర్తి లెక్కసంవత్సరమునకు నియామకుని స్థూల లాభములకు సమానమైన మొత్తము విషయమున 7వ పరిచ్ఛేదపు నిబంధనల ననుసరించి లెక్కకట్టబడిన ప్రత్యక్ష పన్నుకు; మరియు

(ii) అట్టి పూర్వవర్తి లెక్కసంవత్సరమునకు నియామకుని స్థూల లాభములకు సమానమైన మొత్తము విషయమున, ఆ సంవత్సరమునకు ఈ చట్టపు నిబంధనల ననుసరించి తన ఉద్యోగులకు చెల్లింపబడినట్టి లేక చెల్లించుటకు బాధ్యమైనట్టి బోనసు మొత్తమును దాని నుండి పట్టుకొనిన తరువాత 7వ పరిచ్ఛేదము యొక్క నిబంధనల ననుసరించి లెక్కకట్టబడిన ప్రత్యక్ష పన్నుకు

మధ్యగల వ్యత్యాసమునకు సమానమైన మొత్తము.

6. ఈ క్రింది మొకములు స్థూల లాభముల నుండి ముందుగా పట్టుకొనవలసిన ప్రభారములైయుండును, అవేవనగా:– స్థూల లాభముల నుండి పట్టుకొనవలసిన మొకములు.

(ఎ) సందర్భానుసారముగ, ఆదాయపు పన్ను చట్టములోని 32వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1) యొక్క నిబంధనల ననుసరించి గాని లేక వ్యవసాయ ఆదాయపు పన్ను శాసనము యొక్క నిబంధనల ననుసరించి గాని తరుగుదల రూపేణా అంగీకరించదగిన ఏదేని మొత్తము:

అయితే ఎవరేని నియామకుడు, తన ఉద్యోగులకు బోనసును స్థూల లాభముల నుండి సాధారణంగా ఊహింపదగిన తరుగుదలను పట్టుకొనిన పిమ్మట 1965 మే 29కి పూర్వము ఈయబడిన లేక ఆ తేదీన ఉన్న ఏదేని పరిష్కారము, అధినిర్ణయము లేక కరారు క్రింద చెల్లించుచుండినయెడల, అప్పుడు ఈ ఖండము క్రింద తీసివేయవలసిన తరుగుదల మొత్తము అట్టి నియామకుని అభిమతానుసారము (అట్టి అభిమతమును ఆ తేదీ నుండి ఒక సంవత్సరములోపల ఒకసారి మాత్రమే తెలుపవలెను) సాధారణముగ ఊహింపదగిన తరుగుదలగ కొనసాగుచుండవలెను.

(బి) ఆదాయపు పన్ను చట్టము క్రింద ఏ మొత్తమును అభివృద్ధి రిబేటు లేక పెట్టుబడి బత్యము లేక అభివృద్ధి బత్యము రూపమున నియామకుడు తన ఆదాయము నుండి పట్టుకొనుటకు హక్కు కలిగియుండునో ఆ మొత్తము.

(సి) 7వ పరిచ్ఛేదపు నిబంధనలకు లోబడి, లెక్క సంవత్సరములో, ఏ ప్రత్యక్ష పన్నును నియామకుడు తన ఆదాయము, లాభములు, అభిలాభముల విషయమున ఆ సంవత్సరములో చెల్లించుటకు బాధ్యుడైయుండునో ఆ ప్రత్యక్ష పన్ను;

(డి) నియామకుడి విషయములో మూడవ అనుసూచిలో నిర్దిష్టపరచినట్టి అదనపు మైకములు.

నియామకుడు చెల్లింపదగిన ప్రత్యక్ష పన్నును లెక్కకట్టుట.

7. ఏదేని లెక్క సంవత్సరమునకు నియామకుడు చెల్లింపదగిన ఏదేని ప్రత్యక్ష పన్ను ఈ క్రింది నిబంధనలకు లోబడి ఆ సంవత్సరమునకు నియామకుని ఆదాయమునకు వర్తింపదగిన రేటు చొప్పున లెక్కకట్టబడవలెను, అవేవనగా:-

(ఎ) అట్టి పన్నును లెక్క కట్టుటలో ఈ క్రింది వాటిని లెక్కలోనికి తీసుకొనరాదు.

(i) ప్రత్యక్ష పన్నులకు సంబంధించి తత్సమయమున అమలునందున్న ఏదేని శాసనము క్రింద, ఏదేని అదివరకటి లెక్క సంవత్సరము విషయమున నియామకునికి కలిగిన ఏదేని నష్టము;

(ii) ఆదాయపు పన్ను చట్టము యొక్క 32వ పరిచ్ఛేదపు ఉప పరిచ్ఛేదము (2) క్రింద, ఏదేని తరువాతి లెక్క సంవత్సరమునకు లేక సంవత్సరములకు తరుగుదల కొరకై బత్తెపు మొత్తమునకు చేర్చుటకుగాను నియామకుడు హక్కుకలిగియున్న ఏదేని తరుగుదల బకాయిలు;

1965 లోని 10.

(iii) ఆర్థిక చట్టము, 1965 ప్రారంభమగుటకు అవ్యవహిత పూర్వము అమలునందున్న ఆదాయపు పన్ను చట్టము యొక్క 84వ పరిచ్ఛేదము క్రింద నియామకునికి ఒసగబడిన ఏదేని మినహాయింపు లేక, ఆ చట్టము యొక్క 101వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1) క్రింద అతడు హక్కుకలిగియున్న ఏదేని కోత;

(బి) నియామకుడు 32వ పరిచ్ఛేదపు నిబంధనలు వర్తించనట్టి మత సంబంధమైన లేక ధార్మిక సంబంధమైన సంస్థయైనయెడల మరియు దాని ఆదాయమంతయు గాని అందలి భాగముగాని, ఆదాయపు పన్ను చట్టము నుండి మినహాయింపబడినయెడల, అప్పుడు, అట్లు మినహాయింపబడిన ఆదాయమునకు సంబంధించి, ఆ సంస్థ ఆ చట్టము భావపరిధిలో ప్రజలకు గణనీయమైన హితము కలిగిన కంపెనీ అయిన ఎట్లో అట్లే భావించబడవలెను;

(సి) నియామకుడు, ఒక వ్యక్తి లేక హిందూ అవిభక్త కుటుంబమైన యెడల ఆదాయపు పన్ను చట్టము క్రింద అట్టి నియామకుడు చెల్లింపదగిన పన్ను స్థాపన నుండి అతడు హొందిన ఆదాయమే అతని ఆదాయమను ఆధారముపై లెక్క కట్టబడవలెను;

(డి) ఎవరేని నియామకుని ఆదాయములో, ఏవేని సరుకులను లేక వాణిజ్య సరుకులను భారతదేశము వెలుపలకు ఎగుమతి చేయుట ద్వారా హొందిన ఏవేని లాభములు మరియు అభిలాభములు చేరియున్నచో మరియు అట్టి ఆదాయముపై ప్రత్యక్ష పన్నులకు సంబంధించి తత్సమయమున అమలునందున్న ఏదేని శాసనము

(ఈ) ఏదేని పరిశ్రమ యొక్క అభివృద్ధి కొరకై ప్రత్యక్ష పన్నుకు సంబంధించి తత్సమయమున అమలునందున్న ఏదేని శాసనము క్రింద లేక సంబంధిత వార్షిక ఆర్థిక చట్టము క్రింద అనుమతింపబడిన ఏదేని ప్రత్యక్ష పన్ను చెల్లింపునకు (ఈ పరిచ్ఛేదములో ఇంతకుపూర్వము పేర్కొనబడిన అభివృద్ధి రిబేటు లేక పెట్టుబడి బత్తెము లేక అభివృద్ధి బత్తెము కానట్టి) ఏదేని రిబేటు లేక పరపతి లేక సహాయము లేక కోత లెక్కలోనికి తీసుకొనరాదు.

**బోనసుకు అర్హత.**

8. ప్రతియొక ఉద్యోగి ఏదేని లెక్క సంవత్సరములో ఈ చట్టపు నిబంధనల ననుసరించి తన నియామకునిచే బోనసు చెల్లించబడుటకు హక్కుకలిగియుండును. అయితే అతడు ఆ సంవత్సరములో, స్థాపనలో ముప్పది దినములకన్న తక్కువ కాకుండా పనిచేసియుండవలెను.

**బోనసుకు నిరర్హత.**

9. ఈ చట్టములో ఏమియున్నప్పటికినీ, ఒక ఉద్యోగి ఈ క్రింది కారణముల వలన ఉద్యోగము నుండి బర్తరఫు చేయబడిన యెడల ఈ చట్టము క్రింద బోనసు పొందుటకు నిరర్హుడైయుండును—

(ఎ) కపటము; లేక

(బి) స్థాపన ఆవరణలో దొమ్మీ లేక హింసాత్మక ప్రవర్తన; లేక

(సి) స్థాపన యొక్క ఏదేని ఆస్తిని దొంగిలించుట, దుర్వినియోగము లేక ధ్వంసము చేయుట.

**కనీస బోనసు చెల్లింపు.**

10. ఈ చట్టములోని ఇతర నిబంధనలకులోబడి, ప్రతి నియామకుడు, 1979వ సంవత్సరములో ఏదేని దినమున ప్రారంభమగు లెక్క సంవత్సరమునకు సంబంధించి మరియు ఆ తరువాతి ప్రతియొక లెక్క సంవత్సరమునకు సంబంధించి, నియామకునకు ఆ లెక్క సంవత్సరములో కేటాయింపదగిన మిగులు ఉన్నను లేకున్నను, ఉద్యోగి ఆ లెక్క సంవత్సరములో సంపాదించిన జీతము లేక వేతనములో 8.33 శాతపు కనీసపు బోనసును లేక ఒక వంద రూపాయలను, ఏది ఎక్కువో దానిని ప్రతి ఉద్యోగికి చెల్లించుటకు బద్ధుడైయుండును:

అయితే, ఎవరేని ఉద్యోగికి లెక్క సంవత్సరము ప్రారంభమైనపుడు పదిహేను సంవత్సరముల వయస్సు పూర్తికానియెడల, అట్టి ఉద్యోగి విషయమున ఈ పరిచ్ఛేదపు నిబంధనలు "ఒక వంద రూపాయలు" అను పదములకు బదులు "అరవై రూపాయలు" అను పదములు ఉంచిన ఎట్లో అట్లు ప్రభావము కలిగియుండును.

**గరిష్ఠ బోనసు చెల్లింపు.**

11. (1) 10వ పరిచ్ఛేదములో పేర్కొనిన ఏదేని లెక్క సంవత్సరమునకు సంబంధించి కేటాయింపదగిన మిగులు, ఆ చట్టము క్రింద ఉద్యోగులకు చెల్లించవలసిన కనీస బోనసు మొత్తమునకు మించినచో, నియామకుడు అట్టి కనీస బోనసుకు బదులుగా, ఆ లెక్క సంవత్సరమునకు సంబంధించి, ఉద్యోగి ఆ లెక్క సంవత్సరములో ఆర్జించిన జీతము లేక వేతనములో అనుపాతిక మొత్తమును అట్టి జీతము లేక వేతనములో ఇరువది శాతపు గరిష్ఠ బోనసుకులోబడి, చెల్లించుటకు బాధ్యుడైయుండును.

(2) ఈ పరిచ్ఛేదము క్రింద కేటాయింపదగిన మిగులును సంగణన చేయుటలో, 15వ పరిచ్ఛేదపు నిబంధనల క్రింద [1]ప్రత్యేకించబడిన మొత్తమును లేక [2]ముజరా చేయబడిన మొత్తమును, ఆ పరిచ్ఛేదపు నిబంధనల ననుసరించి లెక్కలోనికి తీసుకొనవలెను.

---

[1]సెటాన్ [2]సెటాఫ్

**కొందరు ఉద్యోగులకు సంబంధించి బోనసును లెక్కకట్టుట.**

12. ఒక ఉద్యోగి యొక్క జీతము లేక వేతనము మాసమునకు మూడు వేల ఐదువందల రూపాయలకు మించినయెడల, అట్టి ఉద్యోగికి 10వ పరిచ్ఛేదము క్రింద, లేక సందర్భానుసారముగ, 11వ పరిచ్ఛేదము క్రింద చెల్లించవలసిన బోనసును అతని జీతము లేక వేతనము మాసమునకు మూడు వేల ఐదు వందల రూపాయలు అయియుండిన ఎట్లో అట్లే లెక్కకట్టబడవలెను.

**కొన్ని కేసులలో బోనసులో అనుపాతిక తగ్గింపు.**

13. ఒక ఉద్యోగి, ఏదేని లెక్క సంవత్సరములో అన్ని పని దినములలో పనిచేయకపోయినయెడల వంద రూపాయలు లేక సందర్భానుసారముగ అరవై రూపాయల కనీస బోనసు ఆ లెక్క సంవత్సరములో అతడు పనిచేసిన దినములకు 8.33 శాతమున కంటె ఎక్కువైనయెడల అట్టి బోనసును అనుపాతికముగా తగ్గించవలెను.

**పని దినముల సంఖ్యయొక్క సంగణన.**

14. 13వ పరిచ్ఛేదము నిమిత్తము, ఒక ఉద్యోగి, ఏదేని స్థాపనలో, ఏదేని లెక్క సంవత్సరములో ఈ క్రింది దినములలో కూడ పనిచేసినట్లు భావించబడవలెను---

(ఎ) ఏదేని కరారు క్రింద గాని, పారిశ్రామిక ఉద్యోగ (స్థాయీ
1946 లోని 20. ఉత్తరువుల) చట్టము, 1946 క్రింద స్థాయీ ఉత్తరువుల ద్వారా పొందిన
1947 లోని 14. అనుమతి క్రింద గాని, పారిశ్రామిక వివాదముల చట్టము, 1947 క్రింద గాని లేక స్థాపనకు వర్తించు ఏదేని ఇతర శాసనము క్రింద గాని అతడు మానివేసినట్టి దినములు;

(బి) జీతము లేక వేతనముతో అతడు సెలవులో ఉన్నట్టి దినములు;

(సి) అతని ఉద్యోగము వలన లేక ఉద్యోగానుక్రమములో దుర్ఘటన ద్వారా కలిగిన తాత్కాలిక అశక్తత వలన అతడు గైరుహాజరైనట్టి దినములు; మరియు

(డి) లెక్క సంవత్సరములో ఉద్యోగిని జీతము లేక వేతనముపై ప్రసూతి సెలవులోనున్నట్టి దినములు.

**కేటాయింపదగిన మిగులును ప్రత్యేకించుట మరియు ముజరాచేయుట.**

15. (1) ఏదేని దేని లెక్క సంవత్సరమునకు కేటాయింపదగిన మిగులు, స్థాపనలోని ఉద్యోగులకు 11వ పరిచ్ఛేదము క్రింద చెల్లింపదగిన గరిష్ఠ బోనసు మొత్తమునకు మించినయెడల, అప్పుడు, అట్లు మించిన మొత్తమును, ఆ లెక్క సంవత్సరములో స్థాపనలో నియమింపబడిన ఉద్యోగుల మొత్తము జీతము లేక వేతనములో ఇరువది శాతము పరిమితికిలోబడి ఆ తరువాతి లెక్క సంవత్సరములో మరియు అట్లు నాలుగవ లెక్క సంవత్సరము వరకు మరియు నాలుగవ లెక్క సంవత్సరముతో కలిపి నాల్గవ అనుసూచిలో విశదీకరించిన రీతిలో బోనసు చెల్లించు నిమిత్తము వినియోగించుటకై ప్రత్యేకముగా ఉంచి ఉతారెక్కించవలెను.

(2) ఏదేని లెక్క సంవత్సరములో కేటాయింపదగిన మిగులు లేనియెడల, ఆ సంవత్సరమునకు సంబంధించి కేటాయింపదగిన మిగులు స్థాపనలోని ఉద్యోగులకు 10వ పరిచ్ఛేదము క్రింద చెల్లింపదగిన కనీస బోనసు మొత్తమునకు తక్కువగా ఉన్నయెడల మరియు కనీస బోనసు చెల్లించు నిమిత్తము వినియోగించుటకై, ఉప పరిచ్ఛేదము (1) క్రింద ఉతారెక్కించిన మరియు ప్రత్యేకించి ఉంచబడిన (సెటాన్) మొత్తము లేక చాలినంత మొత్తము లేనియెడల అప్పుడు, అట్టి కనీస మొత్తము లేక సందర్భానుసారముగ అట్టి లోటును, ఆ తరువాతి లెక్క సంవత్సరములో మరియు అట్లు నాలుగవ లెక్క సంవత్సరము వరకు మరియు నాలుగవ లెక్క సంవత్సరముతో కలిపి నాలుగవ అనుసూచిలో విశదీకరించిన రీతిలో ముజరా (సెటాఫ్) చేయుటకై ఉతారెక్కించవలెను.

(3) నాలుగవ అనుసూచిలో విశదీకరించినట్లు ప్రత్యేకించి ఉంచు లేక ముజరాచేయు సూత్రము, ఈ చట్టము క్రింద బోనసు చెల్లించు నిమిత్తము ఉపపరిచ్ఛేదము (1) లేక ఉపపరిచ్ఛేదము (2) క్రిందకు రాని ఇతర కేసులన్నిటికి వర్తించును.

(4) ఏదేని లెక్క సంవత్సరములో, ఏదేని మొత్తమును, ఈ పరిచ్ఛేదము క్రింద ఉతారెక్కించిన మరియు ప్రత్యేకముగా ఉంచిన లేక ముజరా చేసినయెడల అప్పుడు తరువాతి లెక్క సంవత్సరమునకు బోనసును లెక్కకట్టుటలో, క్రిందటి లెక్క సంవత్సరములో ఉతారెక్కించి ప్రత్యేకించి ఉంచిన లేక ముజరాచేసిన మొత్తమును మొదట లెక్కలోనికి తీసుకొనవలెను.

16. (1) ఏదేని స్థాపన, ఈ చట్టము ప్రారంభమగుటకు పూర్వమైనను, తరువాతయైనను క్రొత్తగా స్థాపించబడినయెడల, అట్టి స్థాపనలోని ఉద్యోగులు, ఉపపరిచ్ఛేదములు (1ఏ), (1బీ) మరియు (1సీ) నిబంధనల ననుసరించి బోనసు చెల్లించుటకు హక్కుకలిగియుందురు. కొన్ని స్థాపనల విషయములలో, ప్రత్యేక నిబంధనలు.

(1ఏ) నియామకుడు తాను సందర్భానుసారముగ ఉత్పత్తిచేసిన లేక వినిర్మాణము చేసిన సరుకులను విక్రయించినట్టి లేక అట్టి స్థాపన నుండి సేవలు చేసినట్టి లెక్క సంవత్సరమునకు తరువాతి మొదటి ఐదు లెక్క సంవత్సరములలో అట్టి స్థాపన నుండి నియామకుడు లాభము పొందినట్టి లెక్క సంవత్సరము విషయమున మాత్రమే బోనసు చెల్లింపబడగియుండవలెను మరియు అట్టి బోనసు ఆ సంవత్సరము విషయమున ఈ చట్టపు నిబంధనల ననుసరించి లెక్కకట్టబడవలెను. కాని 15వ పరిచ్ఛేదపు నిబంధనలను వర్తింపచేయరాదు.

(1బీ) నియామకుడు తాను సందర్భానుసారముగ ఉత్పత్తిచేసిన లేక వినిర్మాణము చేసిన సరుకులను విక్రయించినట్టి లేక అట్టి స్థాపన నుండి సేవలు చేసినట్టి లెక్క సంవత్సరమునకు తరువాతి ఆరవ మరియు ఏడవ లెక్క సంవత్సరములకు 15వ పరిచ్ఛేదపు నిబంధనలు ఈ క్రింది మార్పులకు లోబడి వర్తించును, అవేవనగా:-

(i) ఆరవ లెక్క సంవత్సరమునకు—

ఐదవ మరియు ఆరవ లెక్క సంవత్సరముల విషయమున సందర్భానుసారముగా ప్రత్యేకించి ఉంచబడిన లేక ముజరా చేయబడిన కేటాయింపదగిన మిగులులో మించివున్నది గాని లోటుగాని ఏదేని ఉన్నయెడల దానిని లెక్కలోనికి తీసికొని నాలుగవ అనుసూచిలో విశదీకరించిన రీతిలో సందర్భానుసారముగ ప్రత్యేకించి ఉంచవలెను లేక ముజరా చేయవలెను.

(ii) ఏడవ లెక్క సంవత్సరమునకు—

ఐదవ, ఆరవ మరియు ఏడవ లెక్క సంవత్సరముల విషయమున సందర్భానుసారముగ ప్రత్యేకించి ఉంచబడిన లేక ముజరా చేయబడిన కేటాయింపదగిన మిగులులో మించివున్నది గాని లోటుగాని ఏదేని ఉన్నయెడల దానిని లెక్కలోనికి తీసుకొని నాలుగవ అనుసూచిలో విశదీకరించిన రీతిలో సందర్భానుసారముగ ప్రత్యేకించి ఉంచవలెను లేక ముజరా చేయవలెను.

(1సి) నియామకుడు తాను సందర్భానుసారముగ ఉత్పత్తిచేసిన లేక వినిర్మాణము చేసిన సరుకులను విక్రయించినట్టి లేక అట్టి స్థాపన నుండి సేవను

J-6-4

చేసినట్టి లెక్క సంవత్సరము తరువాతి ఎనిమిదవ సంవత్సరము నుండి 15వ పరిచ్ఛేదపు నిబంధనలు ఏదేని ఇతర స్థాపన విషయమున అవి వర్తించినట్లుగానే అట్టి స్థాపన విషయమున వర్తించును.

విశదీకరణ 1:- ఉపపరిచ్ఛేదము (1) నిమిత్తము ఏదేని స్థాపన యొక్క స్థలము, నిర్వహణ, పేరు లేక స్వామ్యములో కేవలము మార్పువచ్చిన కారణముగ అది నూతనముగ ఏర్పాటు చేయబడినట్లు భావించబడరాదు.

విశదీకరణ 2:- ఉపపరిచ్ఛేదము (1ఏ) నిమిత్తము ఎవరేని నియామకుడు ఏదేని లెక్క సంవత్సరములో—

(ఏ) అతడు ఆదాయపు పన్ను చట్టము క్రింద గాని, సందర్భానుసారముగ వ్యవసాయ ఆదాయపు పన్ను శాసనము క్రింద గాని తాను హక్కు కలిగియున్నట్టి ఆ సంవత్సరపు తరుగుదలకు ఏర్పాటు చేసియుండిననే తప్ప; మరియు

(బి) అదివరకటి లెక్క సంవత్సరములకు అట్టి తరుగుదల బకాయిలు మరియు స్థాపన విషయమున తనకు వచ్చిన నష్టములు అతని లాభములపై పూర్తిగా ముజరా చేయబడియుండిననే తప్ప;

లాభము పొందినట్లు భావించబడరాదు.

విశదీకరణ 3:- ఉపపరిచ్ఛేదములు (1ఏ), (1బీ) మరియు (1సీ)ల నిమిత్తము ఏదేని ఫ్యాక్టరీ పరీక్షణార్థము నడచినప్పుడు లేక ఏదేని గని లేక నూనెగని అన్వేషణ దశలో ఉత్పత్తి చేయబడిన లేక వినిర్మాణము చేయబడిన సరుకుల విక్రయమును లెక్కలోనికి తీసికొనరాదు మరియు అట్టి ఉత్పత్తి లేక వినిర్మాణమును గూర్చి ఏదేని ప్రశ్న ఉత్పన్నమైనచో పక్షకారులకు కేసును విన్నవించుకొనుటకై యుక్తమైన అవకాశమునిచ్చిన పిమ్మట సముచిత ప్రభుత్వము చేసిన నిర్ణయము అంతిమమైయుండును మరియు ఆ నిర్ణయము ఏ న్యాయస్థానముచే గాని ఇతర ప్రాధికారిచేగాని ప్రశ్నింపబడరాదు.

(2) ఉపపరిచ్ఛేదములు (1), (1ఏ), (1బీ) మరియు (1సీ)ల నిబంధనలు సాధ్యమైనంతమేరకు, అస్తిత్వమునందున్న స్థాపనలచే ఏర్పాటు చేయబడిన నూతన విభాగములకు లేక వ్యవస్థాపనలకు లేక శాఖలకు వర్తించును:

అయితే వేరువేరు కాలావధులలో ఏర్పాటు చేయబడిన వివిధ విభాగములు లేక సంస్థలు లేక శాఖలతోకూడి అస్తిత్వమునందున్న ఏదేని స్థాపన విషయమున (అవి అదే పరిశ్రమలో ఉన్నను లేకున్నను) నియామకుడు, 29 మే 1965కు పూర్వము అట్టి విభాగములు లేక వ్యవస్థాపనలు లేక శాఖలు ఏఏ తేదీలలో ఏర్పాటు చేయబడినవను విషయముతో ప్రమేయము లేకుండ అట్టి అన్ని విభాగముల, లేక వ్యవస్థాపనల లేక శాఖలలోని ఉద్యోగులకు అట్టి అన్ని విభాగముల లేక వ్యవస్థాపన లేక శాఖల విషయమున సంగణింపబడిన సంచిత లాభముల ప్రాతిపదికపై బోనసు చెల్లించుచుండినచో అప్పుడు అట్టి నియామకుడు ఈ చట్టపు నిబంధనల ననుసరించి అట్టి అన్ని విభాగముల లేక వ్యవస్థాపనల లేక శాఖలలోని ఉద్యోగులందరికీ అవి (ఆ తేదీకి పూర్వము ఏర్పాటు చేయబడినవైనను, తరువాత ఏర్పాటు చేయబడినవైనను) పైన చెప్పినట్లు సంగణింపబడిన సంచిత లాభముల ప్రాతిపదికపై బోనసు చెల్లించుటకు బాధ్యుడైయుండును.

**చట్టము క్రింద చెల్లింపదగిన బోనసుపై ఆధారగతమైన లేక మధ్యకాలీన బోనసుయొక్క సర్దుబాటు.**

17. ఏదేని లెక్క సంవత్సరములో—

(ఎ) నియామకుడు, ఎవరేని ఉద్యోగికి, ఏదేని పూజా బోనసును లేక ఇతర ఆధారగతమైన బోనసును చెల్లించియుండినయెడల; లేక

(బి) ఈ చట్టము క్రింద నియామకుడు ఉద్యోగికి చెల్లింపదగిన బోనసును చెల్లింపవలసినట్టి తేదీకి పూర్వమే ఆ బోనసులో కొంత భాగమును చెల్లించియుండిన యెడల, నియమాకుడు, ఆ లెక్క సంవత్సరము విషయమున ఈ చట్టము క్రింద ఉద్యోగికి చెల్లింపదగిన బోనసు మొత్తము నుండి, అట్లు చెల్లింపబడిన బోనసు మొత్తమును పట్టుకొనుటకు హక్కు కలిగియుండును మరియు మిగిలిన దానిని మాత్రమే ఉద్యోగి పొందుటకు హక్కు కలిగియుండును.

**చట్టము క్రింద చెల్లింపదగిన బోనసు నుండి కొన్ని మొత్తములను పట్టుకొనుట.**

18. ఏదేని లెక్క సంవత్సరములో ఉద్యోగి, చెడు నడవడితో నియామకునకు ఆర్థిక నష్టమును కలిగించినట్లు కనుగొనబడినయెడల, అప్పుడు, ఆ లెక్క సంవత్సరము విషయమున మాత్రమే ఈ చట్టము క్రింద ఉద్యోగికి చెల్లింపదగిన బోనసు మొత్తము నుండి, నష్టపు మొత్తమును పట్టుకొనుటకు నియామకునకు న్యాయసమ్మతమై ఉండును మరియు మిగిలినది ఏదేని ఉన్నచో దానిని మాత్రమే ఉద్యోగి పొందుటకు హక్కు కలిగియుండును.

**బోనసును చెల్లించుటకు కాలపరిమితి.**

19. ఈ పరిచ్ఛేదపు నిబంధనలకు లోబడి చట్టము క్రింద బోనసు రూపమున ఉద్యోగికి చెల్లించదగిన అన్ని మొత్తములు నగదు రూపమున నియమాకునిచే—

(ఎ) బోనసు చెల్లింపును గూర్చిన ఏదేని వివాదము 22వ పరిచ్ఛేదము క్రింద ఏదేని ప్రాధికారము సమక్షమున పెండింగులో నున్నయెడల అట్టి వివాదము విషయమున అధినిర్ణయము అమలు జరుపదగినట్టి లేక పరిష్కారము అమలులోనికి వచ్చునట్టి తేదీ నుండి ఒక మాసము లోపల చెల్లింపబడవలెను;

(బి) ఏదేని ఇతర సందర్భములో లెక్క సంవత్సరము ముగిసినప్పటి నుండి ఎనిమిది మాసముల కాలావధిలోపల చెల్లింపబడవలెను:

అయితే సముచిత ప్రభుత్వము లేక ఈ విషయమున సముచిత ప్రభుత్వము నిర్దిష్టపరచునట్టి ప్రాధికారి, నియామకుడు తనకు దరఖాస్తు పెట్టుకొనిన మీదటను, చాలినన్ని కారణములనుబట్టియు, ఉత్తరువు ద్వారా సదరు ఎనిమిది మాసముల కాలావధిని, తాము సబబని తలచునట్టి అదనపు కాలావధికి లేక కాలావధులకు పొడిగించవచ్చును. అయినప్పటికినీ అట్లు పొడిగింపబడిన కాలావధి, ఏ సందర్భములోను రెండు సంవత్సరములకు మించరాదు.

**కొన్ని సందర్భములలో పబ్లిక్ సెక్టారులోని స్థాపనలకు చట్టము యొక్క వర్తింపు.**

20. (1) ఏదేని లెక్క సంవత్సరములో పబ్లిక్ సెక్టారులోని స్థాపన ఉత్పత్తిచేసిన లేక వినిర్మాణము చేసిన ఏవేని సరుకులను ప్రైవేటు సెక్టారులోని స్థాపనతో పోటీపడి విక్రయించినచో లేక ఏవేని సేవలను చేసినచో మరియు అట్టి విక్రయము లేక సేవలు లేక రెండింటి నుండి వచ్చిన ఆదాయము ఆ సంవత్సరమునకు పబ్లిక్ సెక్టారులోని స్థాపనయొక్క స్థూల ఆదాయములో ఇరువది శాతముకన్న తక్కువ లేనిచో అప్పుడు ఈ చట్టపు నిబంధనలు ప్రైవేటు సెక్టారులో అటువంటి స్థాపన విషయమున వర్తించినట్లుగనే పబ్లిక్ సెక్టారులోని అట్టి స్థాపన విషయమున వర్తించవలెను.

(2) ఉపపరిచ్ఛేదము (1)లో నిబంధనలు వేరు విధముగా ఉన్ననే తప్ప, పబ్లికు సెక్టారులో ఏదేని స్థాపనచే నియోగింపబడిన ఉద్యోగులకు, ఈ చట్టములో నున్నదేదియు వర్తించదు.

నియామకుడి నుండి రావలసిన బోనసును వసూలుచేయుట.

21. ఎవరేని ఉద్యోగికి ఏదేని పరిష్కారము లేక అధినిర్ణయము లేక కరారు క్రింద నియామకుని నుండి బోనసు రూపమున ఏదేని డబ్బు రావలసియున్నయెడల ఉద్యోగి స్వయముగ గాని ఈ విషయమున లిఖితపూర్వకముగ అతనిచే ప్రాధికారము పొందిన ఇతర వ్యక్తిగాని, లేక, ఉద్యోగి మరణించిన సందర్భములో అతని అస్సైనీ గాని, వారసులుగాని, వసూలుచేయు ఏదేని ఇతర పద్ధతికి భంగము కలుగకుండ, అతనికి రావలసిన డబ్బు వసూలుకొరకై సముచిత ప్రభుత్వమునకు దరఖాస్తు పెట్టుకొనవచ్చును. మరియు ఏదేని డబ్బు అట్లు రావలసియున్నదని సముచిత ప్రభుత్వము గాని, ఈ విషయమున సముచిత ప్రభుత్వము నిర్దిష్టపరచునట్టి ప్రాధికారిగాని తృప్తిచెందినచో వారు ఆ డబ్బుకొరకై కలెక్టరుకు ఒక ధృవ పత్రమును జారీచేయవలెను. ఆ కలెక్టరు అది భూమి శిస్తు బకాయీ అయియుండిన ఎట్లో అట్లే దానిని వసూలు చేయవలెను:

అయితే అట్టి ప్రతియొక దరఖాస్తు, నియామకుని నుండి ఉద్యోగికి డబ్బు రావలసినట్టి తేదీ నుండి ఒక సంవత్సరము లోపల చేయవలెను:

అంతేకాక, అట్టి ఏదేని దరఖాస్తు సదరు ఒక సంవత్సర కాలావధి ముగిసిన మీదట, దరఖాస్తుదారు సదరు కాలావధిలోపల దరఖాస్తు చేయకుండుటకై చాలినంత కారణమున్నదని సముచిత ప్రభుత్వము తృప్తిచెందినచో గ్రహించవచ్చును.

<u>విశదీకరణ</u>:- ఈ పరిచ్ఛేదములో మరియు పరిచ్ఛేదములు 22, 23, 24 మరియు 25లలో "ఉద్యోగి" అను పదపరిధియందు ఈ చట్టము క్రింద బోనసు చెల్లింపునకు హక్కు కలిగియుండి, అయితే ఉద్యోగములో ఇక లేనట్టి వ్యక్తి చేరి యుండును.

ఈ చట్టము క్రింద వివాదముల నిర్ణేశము.

1947 లోని 14.

22. ఈ చట్టము క్రింద చెల్లింపదగిన బోనసును గూర్చి లేక పబ్లికు సెక్టారులోని స్థాపనకు ఈ చట్టమును వర్తింపజేయుటను గూర్చి నియామకునకు అతని ఉద్యోగికి మధ్య ఏదేని వివాదము ఉత్పన్నమైనయెడల, అట్టి వివాదమును పారిశ్రామిక వివాదముల చట్టము, 1947 లేక రాజ్యములో అమలునందున్న పారిశ్రామిక వివాదముల దర్యాప్తుకు మరియు పరిష్కారమునకు సంబంధించిన తత్సమానమైన ఏదేని శాసనముయొక్క భావపరిధిలో మాత్రమే పారిశ్రామిక వివాదమై నట్లు భావించవలెను. మరియు చట్టముయొక్క లేక సందర్భానుసారముగ అట్టి శాసనముయొక్క నిబంధనలు అన్యథా అభివ్యక్తముగ నిబంధించబడినట్లు తప్ప, తదనుసారముగ వర్తించవలెను.

కార్పొరేషన్ల మరియు కంపెనీల బ్యాలెన్సుషీటు మరియు లాభ నష్టముల లెక్కలు ఖచ్చితమైనవిగా పురోభావన చేయుట.

23. (1) 22వ పరిచ్ఛేదములో నిర్దిష్ట స్వభావముగల ఏదేని వివాదము పారిశ్రామిక వివాదముల చట్టము, 1947 క్రింద గాని లేక (ఇందులో ఇటు పిమ్మట ఈ పరిచ్ఛేదములో మరియు పరిచ్ఛేదము 24 మరియు 25లలో "సదరు ప్రాధికారి" అని నిర్దేశింపబడిన) రాజ్యములో అమలునందున్న పారిశ్రామిక వివాదముల దర్యాప్తు మరియు పరిష్కారమునకు సంబంధించిన తత్సమానమైన ఏదేని శాసనము క్రింద గాని నిర్దేశింపబడినట్టి ఎవరేని మధ్యవర్తి లేక ఏదేని ట్రిబ్యునలు సమక్షమున పర్యాయానుక్రమములో భారతదేశ కంప్ట్రోలరు మరియు ఆడిటరు జనరలుచే లేక కంపెనీల చట్టము, 1956 యొక్క 226వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1) క్రింద

1947 లోని 14. ... అర్హతలు కలిగియున్న ఆడిటర్లచే తగురీతిగ

ఆడిటుచేయబడిన (బ్యాంకింగ్ కంపెనీకానట్టి) కార్పొరేషను లేక కంపెనీయైనట్టి నియామకుని బ్యాలెన్సుషీటు మరియు లాభనష్టముల లెక్కలు దాని సమక్షమున దాఖలు చేయబడినయెడల, అప్పుడు సదరు ప్రాధికారి అట్టి బ్యాలెన్సుషీటు మరియు లాభనష్టముల లెక్కలోగల వివరణలు మరియు వివరములు ఖచ్చితమైనవైనట్లు పురోభావన చేయవచ్చును. అట్టి వివరణల మరియు వివరముల ఖచ్చితత్వమును అఫిడవిట్టును దాఖలుచేయుట ద్వారా గాని లేక ఏదేని ఇతర విధముగా గాని రుజువు పరచుట కార్పొరేషనుకు లేక కంపెనీకి ఆవశ్యకముకారాదు:

అయితే సదరు ప్రాధికారికి కార్పొరేషను లేక కంపెనీ యొక్క బ్యాలెన్సుషీటులో లేక లాభనష్టముల లెక్కలలో గల వివరణలు మరియు వివరములు ఖచ్చితమైనవికానివని రూఢియైనయెడల, అట్టి వివరణల మరియు వివరముల ఖచ్చితత్వమునుకనుగొనుటకు ఆవశ్యకమని తాను తలచునట్టి చర్యలను తీసుకొనవచ్చును.

(2) వివాదమునకు పక్షకారైన ఏదేని కార్మిక సంఘముగాని, కార్మిక సంఘము ఏదియు లేనియెడల, వివాదమునకు పక్షకారులైన ఉద్యోగులు గాని సదరు ప్రాధికారికి బ్యాలెన్సుషీటులో గాని లాభనష్టముల లెక్కలలో గాని ఏదేని అంశమును గూర్చి స్పష్టీకరించుమని కోరుచు అట్టి స్పష్టీకరణ ఆవశ్యకమని తాము తృప్తిచెందిన పిమ్మట, కార్పొరేషనును లేక సందర్భానుసారము కంపెనీని, ఆ కార్మిక సంఘమునకు లేక ఉద్యోగులకు అట్టి స్పష్టీకరణను ఉత్తర్వు ద్వారా ఆదేశములో నిర్దిష్టపరచబడునట్టి గడువులోపల అందజేయవలెనని ఆదేశించవచ్చును. మరియు కార్పొరేషను లేక సందర్భానుసారముగ కంపెనీ అట్టి ఆదేశమును పాటించవలెను.

24. (1) బ్యాంకింగు కంపెనీ అయినటువంటి నియామకునికి మరియు దాని ఉద్యోగులకు మధ్య 22వ పరిచ్ఛేదములో నిర్దిష్టపరచిన స్వభావముగల ఏదేని వివాదమును, ఆ పరిచ్ఛేదము క్రింద సదరు ప్రాధికారికి నిర్దేశించబడినయెడల మరియు దాని ...ాన్యానుక్రమములో తగురీతిగా ఆడిటుచేయబడిన బ్యాంకింగు కంపెనీ లెక్కలను దాని సమక్షమున దాఖలు చేయబడినయెడల, అట్టి లెక్కల విశుద్ధతను ఏదేని కార్మిక సంఘముగాని ఉద్యోగులు గాని ప్రశ్నించుటకు అనుమతించబడరాదు, కాని ఈ చట్టము క్రింద రావలసియున్న బోనసు మొత్తమును సరిచూచుటకు అవసరమగునట్టి సమాచారమును బ్యాంకింగు కంపెనీ నుండి పొందుటకు కార్మిక సంఘమును గాని ఉద్యోగులను గాని అనుమతించవచ్చును.

ఆడిటు చేయబడిన బ్యాంకింగు కంపెనీల లెక్కలు ప్రశ్నింపబడకుండుట.

(2) ఉపపరిచ్ఛేదము (1)లో నున్నదేదియు బ్యాంకింగు రెగ్యులేషను చట్టము, 1949 లోని 34ఎ పరిచ్ఛేదపు నిబంధనల క్రింద సమర్పించవలసిన దాని ఏదేని సమాచారమును పొందుటకు కార్మిక సంఘమునకు గాని ఉద్యోగులకు గాని వీలుకల్పించదు.

1949 లోని 10.

25. (1) కార్పొరేషను లేక కంపెనీకానట్టి నియామకునికి మరియు అతని ఉద్యోగులకు మధ్య 22వ పరిచ్ఛేదములో నిర్దిష్టపరచిన స్వభావముగల ఏదేని వివాదము, ఆ పరిచ్ఛేదము క్రింద సదరు ప్రాధికారికి నిర్దేశించబడినయెడల మరియు కంపెనీల చట్టము, 1956 లోని 226వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1) క్రింద కంపెనీల ఆడిటరుగ వ్యవహరించుటకై తగిన అర్హతలుగల ఎవరేని ఆడిటరుచే ఆడిటు చేయబడినట్టి నియామకుడి లెక్కలు సదరు ప్రాధికారి సమక్షమున దాఖలు చేయబడినయెడల అట్లు ఆడిటు చేయబడిన లెక్కలకు 23వ పరిచ్ఛేదపు నిబంధనలు సాధ్యమైనంతమేరకు వర్తించవలెను.

కార్పొరేషన్లు లేక కంపెనీలు కానటువంటి నియామకుల లెక్కల ఆడిటు.

1956 లోని 1.

J-6-5

(2) అట్టి నియామకుని లెక్కలు ఎవరేని అట్టి అడిటరుచే ఆడిటు చేయబడలేదని సదరు ప్రాధికారి కనుగొనినపుడు, మరియు తమకు నిర్దేశింపబడిన ప్రశ్నను నిర్ణయించుటకై అట్టి నియామకుని లెక్కలు ఆడిటుచేయుట ఆవశ్యకమని అభిప్రాయపడినప్పుడు, ఆదేశములో నిర్దిష్టపరచబడునట్టి గడువులోపల లేక తాము సబబని తలచునట్లుగ అట్టి అడిటరు లేక ఆడిటర్లు అనుమతించునట్టి అదనపు గడువులోపల అతని లెక్కలను ఆడిటు చేయించవలెనని ఉత్తరువు ద్వారా ఆదేశించవచ్చును. అటుపై నియామకుడు అట్టి ఆదేశమును పాటించవలెను.

(3) ఎవరేని నియామకుడు ఉపపరిచ్ఛేదము (2) క్రింద లెక్కలను ఆడిటు చేయించనియెడల, సదరు ప్రాధికారి 28వ పరిచ్ఛేదపు నిబంధనలకు భంగము కలుగకుండ ఆ లెక్కలను తాము సబబని తలచునట్టి ఆడిటరుచే లేక ఆడిటర్లచే ఆడిటు చేయించవచ్చును.

(4) ఉపపరిచ్ఛేదము (2) లేక ఉపపరిచ్ఛేదము (3) క్రింద లెక్కలు ఆడిటు చేయబడినప్పుడు అట్లు ఆడిటు చేయబడిన లెక్కలకు 23వ పరిచ్ఛేదపు నిబంధనలు సాధ్యమైనంతమేరకు వర్తించవలెను.

(5) (ఆడిటరు లేక ఆడిటర్ల ప్రతిమూల్యమును కలుపుకొని) ఉపపరిచ్ఛేదము (3) క్రింద చేయబడిన ఏదేని ఆడిటు కొరకైన మరియు దానికి ఆనుషంగికమైన వ్యయములు సదరు ప్రాధికారిచే నిర్ధారణ చేయబడవలెను. (అట్టి నిర్ధారణ అంతిమమైయుండవలెను) మరియు అవి నియామకునిచే చెల్లించబడవలెను. మరియు అట్లు చెల్లింపబడనిచో అవి 21వ పరిచ్ఛేదములో నిబంధింపబడిన రీతిలో నియామకుని నుండి వసూలు చేయబడవలెను.

రిజిస్టర్లు, రికార్డులు మొదలగు వాటిని నిర్వహించుట.

26. ప్రతియొక నియామకుడు రిజిస్టర్లను, రికార్డులను మరియు ఇతర దస్తావేజులను విహితపరచునట్టి ప్రరూపములోను మరియు అట్టి రీతిలోను తయారుచేసి నిర్వహించవలెను.

ఇన్‌స్పెక్టర్లు.

27. (1) సముచిత ప్రభుత్వము రాజపత్రములో అధిసూచన ద్వారా, తాము సబబని తలచునట్టి వ్యక్తులను ఈ చట్టము నిమిత్తము, ఇన్‌స్పెక్టర్లుగా నియమించవచ్చును మరియు వారు వినియోగించవలసిన అధికారితాపరిధి హద్దులను నిర్వచించవచ్చును.

(2) ఉపపరిచ్ఛేదము (1) క్రింద నియమింపబడిన ఇన్‌స్పెక్టరు ఈ చట్టపు నిబంధనలలో ఏవైనను పాటింపబడుచున్నవా లేదా అని తెలిసికొను నిమిత్తము—

(ఎ) తాను ఆవశ్యకమని తలంచునట్టి సమాచారమును అందజేయవలెనని ఎవరేని నియామకుని కోరవచ్చును;

(బి) తాను సబబని తలచునట్టి సహాయము ఏదేని ఉన్నచో, అట్టి సహాయముతో యుక్తమైన ఏవేళయందైనను ఏదేని స్థాపనలో లేక దానికి సంబంధించిన ఏదేని ఆవరణలో ప్రవేశించి స్థాపనలోని వ్యక్తుల ఉద్యోగమునకు లేక జీతము లేక వేతనము లేక బోనసు చెల్లింపునకు సంబంధించిన ఏవేని లెక్క-పుస్తకములను, రిజిస్టర్లను మరియు ఇతర దస్తావేజులను పరీక్షించుటకై తన సమక్షమున దాఖలు చేయవలెనని దానికి బాధ్యుడని కనుగొనబడిన ఏ వ్యక్తినైనను కోరవచ్చును.

(సి) పైన చెప్పబడిన ప్రయోజనములలో దేనికైనను సంబద్ధమైన ఏదేని విషయమునకు సంబంధించి నియామకుని, అతని ఏజెంటును లేక సేవకుని లేక స్థాపనయొక్క లేక దానికి సంబంధించిన ఏదేని ఆవరణకు బాధ్యుడని కనుగొనబడిన ఎవరేని ఇతర వ్యక్తిని లేక స్థాపనలో ఉద్యోగియని లేక ఉద్యోగిగ ఉండిన వ్యక్తియని ఇన్‌స్పెక్టరు విశ్వసించుటకు యుక్తమైన కారణమున్నట్టి ఎవరేని వ్యక్తిని పరీక్షించవచ్చును.

(డి) స్థాపనకు సంబంధించి నిర్వహించబడిన ఏదేని పుస్తకము, రిజిస్టరు లేక ఇతర దస్తావేజు యొక్క నకళ్లను లేక వాటి నుండి ఉదాహృతులను తీసికొనవచ్చును;

(ఈ) విహితపరచబడునట్టి ఇతర అధికారములను వినియోగించవచ్చును.

(3) ప్రతి ఇన్‌స్పెక్టరును భారత శిక్షాస్మృతి యొక్క భావపరిధిలో ఒక పబ్లిక్కు సేవకుడుగా భావించవలెను. 1860 లోని 45.

(4) ఏదేని లెక్క పుస్తకమును, రిజిస్టరును లేక ఇతర దస్తావేజును దాఖలు చేయవలసినదిగా లేక సమాచారము నీయవలసినదిగా ఉపపరిచ్ఛేదము (1) క్రింద ఇన్‌స్పెక్టరుచే కోరబడిన ఏ వ్యక్తియైనను అట్లు చేయుటకు శాసనరీత్యా బద్ధుడైయుండును.

(5) ఈ పరిచ్ఛేదములో నున్నదేదియు, ఒక బ్యాంకింగు కంపెనీని ఏదేని వివరణను లేక సమాచారమును సమకూర్చుటకు లేక వెల్లడించుటకు లేక దాని ఏదేని లెక్క పుస్తకములను లేక ఇతర దస్తావేజులను దాఖలు చేయుటకు లేక తనిఖీ కొరకై ఇచ్చుటకు, బ్యాంకింగు రెగ్యులేషను చట్టము, 1949 లోని 34-ఎ పరిచ్ఛేదపు నిబంధనల క్రింద బ్యాంకింగు కంపెనీని సమకూర్చరాని, వెల్లడించరాని, దాఖలు చేయరాని లేక తనిఖీ కొరకై ఇవ్వరాని దేనినైనను కోరుటకు ఇన్‌స్పెక్టరుకు వీలు కల్పించదు. 1949లోని 10వది.

28. ఏ వ్యక్తియైనను— శాస్తి.

(ఎ) ఈ చట్టపు నిబంధనలలో దేనినైనను లేక దాని క్రింద చేయబడిన ఏ నియమమునైనను ఉల్లంఘించినచో; లేక

(బి) ఈ చట్టము క్రింద ఆదేశము ఈయబడినట్టి లేక అభ్యర్థించబడినట్టి వ్యక్తి ఆ ఆదేశమునుగాని లేక అభ్యర్థనను గాని పాటించనిచో, అతడు ఆరు మాసముల దాకా ఉండగల కారావాసముతోను లేక ఒక వేయి రూపాయల దాకా ఉండగల జుర్మానాతోను లేక రెండింటితోను శిక్షింపబడదగియుండును.

29. (1) ఈ చట్టము క్రింద అపరాధముచేయు వ్యక్తి కంపెనీ అయినచో ఆ అపరాధము జరిగిన సమయమున, ఆ కంపెనీ వ్యవహార నిర్వహణ బాధ్యత కలిగి కంపెనీకి బాధ్యుడైయున్నట్టి ప్రతి వ్యక్తియు మరియు ఆ కంపెనీ కూడ ఆ అపరాధము చేసినట్లు భావించబడి, తదనుసారముగ చర్యలు జరుపబడి, శిక్షింపబడుటకు లోనైయుండును: కంపెనీలచే అపరాధములు.

అయితే అట్టి ఎవరేని వ్యక్తి తనకు తెలియకుండ ఆ అపరాధము జరిగినదని లేక అట్టి అపరాధ నివారణకై తాను తగిన జాగ్రత్త అంతయు వహించితినని రుజువుచేసినచో ఈ ఉపపరిచ్ఛేదములో నున్నదేదియు అట్టి ఎవరేని వ్యక్తిని ఏ శిక్షకును పాత్రునిచేయదు.

(2) ఉపపరిచ్ఛేదము (1)లో ఏమి ఉన్నప్పటికినీ, ఈ చట్టము క్రింద ఏదేని అపరాధము ఒక కంపెనీ చేసియుండి, ఆ కంపెనీయొక్క ఎవరేని డైరెక్టరు, మేనేజరు, కార్యదర్శి లేక ఇతర అధికారియొక్క సమ్మతితోగాని మౌనానుకూలతతో గాని లేక అతనికి ఆపాదించదగిన ఏదేని నిర్లక్ష్యమువలన గాని ఆ అపరాధము చేయబడినదని రుజువైనయెడల అట్టి డైరెక్టరు, మేనేజరు, కార్యదర్శి లేక ఇతర అధికారి కూడా ఆ అపరాధమును చేసినట్లు భావించబడి, తదనుసారముగ చర్యలు జరుపబడి శిక్షింపబడుటకు పాత్రుడగును.

విశదీకరణ:– ఈ పరిచ్ఛేదము నిమిత్తము–

(ఎ) "కంపెనీ" అనగా ఏదేని నిగమనికాయము అని అర్థము. ఈ పదపరిధియందు ఫర్మ లేక వ్యక్తుల యొక్క ఇతర అసోసియేషను చేరియుండును; మరియు

(బి) ఒక ఫర్మకు సంబంధించి "డైరెక్టరు" అనగా ఆ ఫర్మలోని భాగస్వామియని అర్థము.

అపరాధముల సంజ్ఞానము.

30. (1) ఏ న్యాయస్థానముగాని, ఈ చట్టము క్రింద శిక్షింపబడదగు ఏదేని అపరాధమును సముచిత ప్రభుత్వముచే లేక దాని ప్రాధికారము క్రింద, లేక ఆ ప్రభుత్వముచే ఈ విషయమున ప్రత్యేకముగా ప్రాధికారము పొందిన ఆ ప్రభుత్వాధికారిచే (కేంద్ర ప్రభుత్వ అధికారి విషయములో ప్రాంతీయ లేబరు కమీషనరు హోదాకు తక్కువ కానటువంటి, మరియు రాజ్యప్రభుత్వ అధికారి విషయములో లేబరు కమీషనరు హోదాకు తక్కువకానటువంటి) ఫిర్యాదు చేయబడిననే తప్ప సంజ్ఞానము చేయరాదు.

(2) ఈ చట్టము క్రింద శిక్షింపదగు ఏదేని అపరాధమును ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటు లేక మొదటి తరగతి మేజిస్ట్రేటు న్యాయస్థానముకన్న క్రింది న్యాయస్థానమేదియు విచారణ జరుపరాదు.

ఈ చట్టము క్రింద చేసు కొనబడిన చర్యకు రక్షణ.

31. ఈ చట్టము ననుసరించి గాని లేదా దాని క్రింద చేసిన ఏదేని నియమము ననుసరించి గాని సద్భావపూర్వకముగ చేయబడిన లేక చేయుటకు ఉద్దేశింపబడిన దేనిని గూర్చియైనను ప్రభుత్వముపైగాని ఎవరేని ప్రభుత్వ అధికారిపైగాని ఎట్టి దావా, అభియోగము లేక ఇతర శాసనిక చర్య ఉండదు.

ఉత్పత్తి లేక ఉత్పాదకతను బట్టి బోనసు చెల్లించుటకు సంబంధించి ప్రత్యేక నిబంధన.

31ఎ. ఈ చట్టములో ఏమి ఉన్నప్పటికినీ–

ఈ చట్టము క్రింద లాభాల ప్రాతిపదికపై చెల్లింపదగిన బోనసుకు బదులుగా ఉత్పత్తి లేక ఉత్పాదకతనుబట్టి వార్షిక బోనసు చెల్లింపుకొరకై

(i) బోనసు చెల్లింపు (సవరణ) చట్టము, 1976 ప్రారంభమగుటకు పూర్వము ఉద్యోగులు తమ నియామకునితో ఏదేని కరారును లేక పరిష్కారమును చేసికొనియున్నయెడల,

(ii) అట్టి ప్రారంభమునకు పిమ్మట ఉద్యోగులు తమ నియామకునితో ఏదేని కరారును లేక పరిష్కారమును చేసికొన్నయెడల,

అప్పుడు అట్టి ఉద్యోగులు అట్టి కరారు లేక సందర్భానుసారముగ పరిష్కారము క్రింద తమకు రావలసిన బోనసును పొందుటకు హక్కుకలిగియుందురు:

అయితే అట్టి ఏదేని కరారు లేక పరిష్కారము మూలముగ ఉద్యోగులు 10వ పరిచ్ఛేదము క్రింద కనీస బోనసు పొందుటకు వారికి గల హక్కును వదులుకొనినచో, వారికి అట్టి హక్కులేనట్లు తాత్పర్యితమగునంతమేరకు రద్దగును:

అంతేకాక అట్టి బోనసు సంబంధిత లెక్క సంవత్సరములో ఆ ఉద్యోగులు సంపాదించు జీతము లేక వేతనములో ఇరువది శాతమునకు మించి చెల్లింపబడుటకు వారు హక్కు కలిగియుండరు.

32. ఈ చట్టములోనున్నదేదియు-- కొన్ని వర్గముల ఉద్యోగులకు చట్టము వర్తించకుండుట.

(i) *సాధారణ భీమా వర్తకము కొనసాగించు ఎవరేని భీమాదారుచే నియోగింపబడిన ఉద్యోగులకు మరియు భారత జీవిత భీమా కార్పొరేషనుచే నియోగింపబడిన ఉద్యోగులకు;

(ii) వాణిజ్య నౌకాపరివహన చట్టము, 1958 యొక్క 3వ పరిచ్ఛేదపు ఖండము (42)లో నిర్వచింపబడినట్టి నావికులకు; 1958 లోని 44.

(iii) డాక్ కార్మికుల (ఉద్యోగ వినియమ) చట్టము, 1948 క్రింద చేసిన ఏదేని పథకము క్రింద రిజిస్టరు చేయబడిన లేక జాబితాలో చేర్చబడిన మరియు రిజిష్టరు చేయబడిన లేక జాబితాలో చేర్చబడిన నియామకులచే నియోగింపబడిన ఉద్యోగులకు; 1948 లోని 9.

(iv) కేంద్ర ప్రభుత్వము యొక్క లేక రాజ్య ప్రభుత్వము యొక్క లేక స్థానిక ప్రాధికార సంస్థయొక్క ఏదేని విభాగముచే గాని లేక ప్రాధికారము క్రింద గాని కొనసాగింపబడుచున్న ఏదేని పరిశ్రమలోని స్థాపనచే నియోగింపబడిన ఉద్యోగులకు;

(v) (ఎ) భారత రెడ్‌క్రాస్ సంఘము, లేక అటువంటి ఏదేని ఇతర సంస్థచే (దాని శాఖలతోసహా);

(బి) విశ్వవిద్యాలయములు మరియు ఇతర విద్యా సంస్థలచే;

(సి) (ఆసుపత్రులు, వాణిజ్యమండలాలు మరియు సాంఘిక సంక్షేమ సంస్థలతోసహా) లాభముల కొరకై స్థాపించబడని సంస్థలచే.

నియోగించబడిన ఉద్యోగులకు;

(vi) బోనసు చెల్లింపు (సవరణ) చట్టము, 2007 ద్వారా రద్దు చేయడమైనది.

(vii) x x x x x x

(viii) భారత రిజర్వు బ్యాంకుచే నియోగించబడిన-ఉద్యోగులకు;

*"సాధారణ భీమా వర్తకము కొనసాగించు ఎవరేని భీమాదారుచే నియమింపబడిన ఉద్యోగులు మరియు" అను పదములను 1968 లోని 62వ చట్టము ద్వారా వదలి వేయబడినవి (అధిసూచించబడు తేదీ నుండి)

(ix)(ఎ) భారత పారిశ్రామిక ఆర్థిక కార్పొరేషనుచే;

1951 లోని 63. (బి) రాజ్య ఆర్థిక కార్పొరేషన్ల చట్టము, 1951 లోని 3వ పరిచ్ఛేదము క్రింద స్థాపించబడిన ఏదేని విత్తీయ కార్పొరేషను లేక 3-ఎ పరిచ్ఛేదము క్రింద స్థాపించబడిన ఏదేని సంయుక్త విత్తీయ కార్పొరేషనుచే--

(సి) డిపాజిటు భీమా కార్పొరేషనుచే;

(డి) జాతీయ వ్యవసాయ మరియు గ్రామీణాభివృద్ధి బ్యాంకుచే;

(ఈ) భారత యూనిటు ట్రస్టుచే;

(యఫ్) భారత పారిశ్రామిక అభివృద్ధి బ్యాంకుచే;

(యఫ్ఎ) భారత చిన్నతరహా పారిశ్రామిక అభివృద్ధి బ్యాంకు చట్టము, 1989 యొక్క 3వ పరిచ్ఛేదము క్రింద స్థాపించబడిన భారత చిన్నతరహా పారిశ్రామిక అభివృద్ధి బ్యాంకు;

(యఫ్యఫ్) జాతీయ గృహ నిర్మాణ బ్యాంకుచే;

(జి) పబ్లికు సెక్టారులో స్థాపన అయియుండి (ఒక బ్యాంకింగు కంపెనీ కానటువంటి) ఏదేని ఇతర విత్తీయ సంస్థను; కేంద్ర ప్రభుత్వము రాజపత్రములో అధిసూచన ద్వారా

(i) దాని మూలధనపు ఏర్పాటును;

(ii) దాని ఉద్దేశములను మరియు కార్యకలాపముల స్వభావమును;

(iii) ప్రభుత్వమునే దానికి ఒసగబడిన విత్తీయ సహాయము లేక ఏదేని రాయితీ స్వభావమును మరియు మేరను మరియు

(iv) ఏదేని ఇతర సంబద్ధ విషయమును

దృష్టియందుంచుకొని, నిర్దిష్టపరచునట్టి విత్తీయ సంస్థచే నియోగించబడిన ఉద్యోగులకు;

(x) x x x x x x

(xi) ఏదేని ఇతర దేశముగుండా పోవు మార్గములపై నడుపబడు దేశీయ జల రవాణా స్థాపనచే నియోగింపబడిన ఉద్యోగులకు,

వర్తించదు.

33. x x x x x x

చట్టమునకు అసంగతమైన శాసనములు మరియు కరారుల ప్రభావము.

34. 31-ఏ పరిచ్ఛేదపు నిబంధనలకు లోబడి, ఈ చట్టపు నిబంధనలు, తత్సమయమున అమలునందున్న ఏదేని ఇతర శాసనములో లేక ఏదేని అధినిర్ణయము, కరారు, పరిష్కారము లేక సేవా కాంట్రాక్టు నిబంధనలలో దానికి అసంగతముగా ఏమి ఉన్నప్పటికినీ, ప్రభావము కలిగివుండును.

వ్యావృత్తి. 1948 లోని 46.

35. బొగ్గుగనుల భవిష్యనిధి, కుటుంబ పింఛను మరియు బోనసు పథకముల చట్టము, 1948 యొక్క లేక దాని క్రింద చేయబడిన ఏదేని పథకము యొక్క నిబంధనలకు ఈ చట్టములో నున్నదేదియు భంగము కలిగించునదిగ భావించబడరాదు.

36. సముచిత ప్రభుత్వము, విత్తీయ పరిస్థితిని మరియు ఏదేని స్థాపన లేక ఏదేని కోవకు చెందిన స్థాపనల యొక్క ఇతర సంబద్ధ పరిస్థితులను దృష్టియందుంచు కొని వాటికి ఈ చట్టపు నిబంధనలన్నింటిని గాని లేక వాటిలో వేటినైననుగాని ప్రజా హితము దృష్ట్యా వర్తింపజేయరాదని అభిప్రాయపడినయెడల, వారు రాజపత్రములో అధిసూచన ద్వారా, అందులో నిర్దిష్టపరచబడినట్టి కాలావధిపాటు మరియు తాము విధించుట సబబని తలచునట్టి షరతులకు లోబడి, ఈ చట్టపు నిబంధనలన్నింటి నుండి గాని వాటిలో వేటినుండియైనను గాని అట్టి స్థాపన లేక కోవకుచెందిన స్థాపనలను, మినహాయించవచ్చును. మినహాయింపు అధికారము.

37. x x x x x x x x

38. (1) కేంద్ర ప్రభుత్వము, ఈ చట్టపు నిబంధనలను అమలుపరచు నిమిత్తము నియమములు చేయవచ్చును. నియమములు చేయు అధికారము.

(2) ప్రత్యేకించి మరియు పైన తెలిపిన అధికారము యొక్క వ్యాపకతకు భంగము వాటిల్లకుండ అట్టి నియమములలో ఈ క్రింది నిబంధనలను చేయవచ్చును-

(ఎ) 2వ పరిచ్ఛేదపు ఖండము (1)లోని ఉపఖండము (iii)నకు గల వినాయింపు క్రింద అనుమతి నొసగుటకు ప్రాధికారము;

(బి) రిజిస్టర్లు, రికార్డుల మరియు ఇతర దస్తావేజుల తయారీ మరియు 26వ పరిచ్ఛేదము క్రింద నిర్వహించవలసినట్టి రిజిస్టర్లు, రికార్డుల మరియు దస్తావేజుల ప్రరూపము మరియు రీతి;

(సి) 27వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (2) లోని ఖండము (ఈ) క్రింద ఇన్స్పెక్టరు వినియోగించవలసిన అధికారములు;

(డి) విహితపరచవలసిన లేక విహితపరచదగు ఏదేని ఇతర విషయము.

(3) ఈ పరిచ్ఛేదము క్రింద చేసిన ప్రతి నియమమును దానిని చేసిన పిమ్మట వీలైనంత శీఘ్రముగా పార్లమెంటు అధివేశనములోనున్న సమయమున, మొత్తము ముప్పది దినముల కాలావధిపాటు దాని ప్రతియొక సదనము సమక్షమున ఉంచవలెను. ఆ ముప్పది దినముల కాలావధి ఒకే అధివేశనములోగాని, వరుసగా వచ్చు రెండు లేక అంతకు ఎక్కువ అధివేశనములలో గాని చేరియుండవచ్చును; పైన చెప్పబడిన అధివేశనమునకు లేక వరుసగా వచ్చు అధివేశనములకు వెనువెంటనే వచ్చు అధివేశనము ముగియుటకు పూర్వమే ఆ నియమములో ఏదేని మార్పు చేయుటకు ఉభయ సదనములు అంగీకరించినచో, లేక ఆ నియమము చేయరాదని ఉభయ సదనములు అంగీకరించినచో, అటు పిమ్మట, ఆ నియమము అట్లు మార్పుచేసిన రూపములో మాత్రమే ప్రభావము కలిగియుండును, లేక సందర్భానుసారముగా ప్రభావరహితమైనదగును, అయినప్పటికిని, అట్టి ఏదేని మార్పుగాని, రద్దుగాని అంతకుపూర్వము ఆ నియమము క్రింద చేసియుండిన దేని శాసనమాన్యతకైనను భంగము కలిగించదు.

39. ఈ చట్టపు నిబంధనలు, అన్యథా అభివ్యక్తముగ నిబంధించబడినట్లు తప్ప పారిశ్రామిక వివాదముల చట్టము, 1947 లేక పారిశ్రామిక వివాదముల దర్యాప్తు మరియు పరిష్కారమునకు సంబంధించి రాజ్యములో అమలునందున్న తత్సమానమైన ఏదేని శాసనమునకు అదనముగ ఉండవలెను మరియు వాటిని న్యూన పరచునవిగ ఉండరాదు. కొన్ని శాసనముల వర్తింపు అడ్డంకి. కాదు. 1947 లోని 14.

రద్దు మరియు వ్యావృత్తి. 1965 లోని 3.

40. (1) బోనసు చెల్లింపు అధ్యాదేశము, 1965 ఇందుమూలముగ రద్దు చేయడమైనది.

(2) అట్లు రద్దుచేయబడినప్పటికిని సదరు అధ్యాదేశము క్రింద చేయబడినదే ద్దైనను లేక తీసికొనబడిన ఏ చర్యయైనను ఈ చట్టము 1965 మే 29వ తేదీన ప్రారంభమైయుండిన ఎట్లో అట్లే ఈ చట్టము క్రింద చేయబడినదైనట్లు లేక తీసికొన బడినదైనట్లు భావింపవలెను.

## మొదటి అనుసూచి

(4 (ఎ) పరిచ్ఛేదమును చూడుము)

### స్థూల లాభముల సంగణన

...... తో అంతమగు లెక్క సంవత్సరము

| పద్దు సంఖ్య | వివరములు | ఉప పద్దుల మొత్తము | ముఖ్యమైన పద్దుల మొత్తము | రిమార్కులు |
|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) |
| | | రూ. | రూ. | |
| *1. | సాధారణమైన మరియు అవశ్యకమైన కేటాయింపులు చేసిన తర్వాత లాభనష్టముల లెక్కలో చూపబడిన విధముగా నికర లాభము. | | | |
| 2. | ఈ క్రింది వాటికొరకు వెనుక నిబంధింపబడిన మొత్తమును కలుపవలెను: | | | |
| | (ఎ) ఉద్యోగులకు బోనసు | | | |
| | (బి) తరుగుదల | | | |
| | (సి) అభివృద్ధి రిబేటు ప్రత్యేకింపు | | | పాదటిప్పణి (1) చూడుము. |
| | (డీ) ఏదేని ఇతర ప్రత్యేకింపులు | | | పాదటిప్పణి (1) చూడుము. |
| | పద్దు సంఖ్య 2 యొక్క మొత్తము | రూ. | | |
| 3. | ఈ క్రింది వాటిని కూడా వెనుక మొత్తమునకు కలుపవలెను: | | | |

*పన్నుకు లోబడి లాభమును, లాభనష్టముల లెక్కలో చూపించినయెడల మరియు ఆదాయపు పన్నుకై కేటాయింపు చేసినట్లు చూపించినచో, ఆదాయముపై పన్నుల యొక్క వాస్తవముగా చేసిన కేటాయింపును, లాభముల నుండి పట్టుకొనవలెను.

| (1) | (2) | (3) | (4) | (5) |
|---|---|---|---|---|
| | | రూ. | రూ. | |

(ఎ) అదివరకటి లెక్క సంవత్సరముల విషయమున ఉద్యోగులకు చెల్లింపబడిన బోనసు. — పాదటిప్పణి (1) చూడుము.

(బి) (i) ఆమోదిత గ్రాట్యుటీ నిధికి చెల్లింపబడిన లేక చెల్లించుటకై ఏర్పాటు చేయబడిన మొత్తము ఏదేని ఉన్నయెడల ఆ మొత్తము; మరియు

(ii) ఉద్యోగులకు వారి పదవీ విరమణానంతరము గాని ఏ కారణమువలననైనను వారి ఉద్యోగము సమాప్తమైన మీదట వారికి వాస్తవముగ చెల్లింపబడిన మొత్తము యొక్క—

సగటుకు మించి ఉద్యోగులకు చెల్లింపబడిన లేక చెల్లింపబడుటకు ఏర్పాటు చేయబడిన గ్రాట్యుటీ విషయమున ఖాతా ఖర్చు పద్దు క్రింద లెక్క వ్రాయబడిన మొత్తము.

(సి) ఆదాయపు పన్ను కొరకు స్వీకారయోగ్యమైన మొత్తమునకు మించిన విరాళములు.

(డి) (ప్రత్యక్ష పన్నులకు సంబంధించి తత్సమయమున అమలునందున్న ఏదేని శాసనము క్రింద తగ్గించుటకు అనుమతింపబడినట్టి వైజ్ఞానిక పరిశోధనలపై చేసిన మూలధనపు వ్యయము కానట్టి) మూలధనపు వ్యయము మరియు (ఆదాయపు పన్ను కొరకు ఏ మూల ధనపు ఆస్తుల విక్రయముపై తరుగుదల అనుమతింపబడినదో ఆ మూలధనపు ఆస్తుల విక్రయముపై వచ్చిన నష్టములుకానట్టి) మూలధనపు నష్టములు. — పాదటిప్పణి (1) చూడుము

(ఈ) బ్యాంకింగు రెగ్యులేషను చట్టము, 1949 యొక్క 34-ఎ పరిచ్ఛేదము లోని ఉపపరిచ్ఛేదము (2) యొక్క నిబంధనల క్రింద భారత రిజర్వు బ్యాంకుచే ధ్రువీకరించబడిన ఏదేని మొత్తము. — 1949 లోని 10.

(యఫ్) భారతదేశము వెలుపల ఉన్న ఏదేని వర్తకములో కలిగిన నష్టములు లేక దానికి సంబంధించిన వ్యయములు.

పద్దు సంఖ్య 3 యొక్క మొత్తము — రూ.

| (1) | (2) | (3) | (4) | (5) |
|---|---|---|---|---|
| | | రూ. | రూ. | |
| 4. ఈ క్రిందివి కాకుండా ప్రముదించిన లేక ప్రకటించిన ప్రత్యేకింపులకు నేరుగ జమ చేయబడిన ఆదాయము, లాభములు లేక అభిలాభములు (ఏవేని ఉన్నచో) అవి కూడా కలుపవలెను— | | | | |
| (i) (ఏ మూలధనపు ఆస్తుల విక్రయముపై ఆదాయపు పన్ను కొరకు తరుగుదల అనుమతింపబడలేదో ఆ మూలధనపు ఆస్తుల విక్రయముపై వచ్చిన లాభములతోసహా) మూలధనపు రాబడులు మరియు మూలధనపు లాభములు; | | | | |
| (ii) భారతదేశము వెలుపలనున్న ఏదేని వర్తకములో వచ్చిన లాభములు మరియు దానికి సంబంధించిన రాబడులు; | | | | |
| (iii) భారతదేశము వెలుపల పెట్టిన పెట్టుబడుల నుండి విదేశీ బ్యాంకింగ్ కంపెనీలకు వచ్చిన ఆదాయము. | | | | |
| పద్దు సంఖ్య 4 యొక్క నికర మొత్తము | | రూ. | | |
| 5. పద్దు సంఖ్యలు 1, 2, 3 మరియు 4 యొక్క మొత్తము | | రూ. | | |
| 6. పట్టుకొనుట; | | | | |
| (ఎ) (ఆదాయపు పన్ను కొరకు ఏ ఆస్తుల విక్రయముపై తరుగుదల అనుమతింపబడినదో ఆ ఆస్తుల విక్రయముపై వచ్చిన లాభములు కానట్టి) మూలధనపు రాబడులు మరియు మూలధనపు లాభములు. | | | | పాదటిప్పణి (2) చూడుము. |
| (బి) భారతదేశము వెలుపలనున్న ఏదేని వర్తకములో వచ్చిన లాభములు మరియు దానికి సంబంధించిన రాబడులు. | | | | పాదటిప్పణి (2) చూడుము. |
| (సి) భారతదేశము వెలుపలపెట్టిన పెట్టుబడుల నుండి విదేశీ బ్యాంకింగు కంపెనీలకు వచ్చిన ఆదాయము. | | | | పాదటిప్పణి (2) చూడుము. |

| (1) | (2) | (3) | (4) | (5) |
|---|---|---|---|---|
| | | రూ. | రూ. | |
| | (డి) ఈ క్రిందివి కాకుండ ప్రామరించ బడిన లేక ప్రకటించబడిన ప్రత్యేకింపు లకు నేరుగా ఖాతా ఖర్చు పద్దు క్రింద లెక్క వ్రాయబడిన వ్యయము లేక నష్టములు (ఏవేని ఉన్నచో) | | | |
| | (i) (ఆదాయపు పన్ను కొరకు ఏ మూల ధనపు ఆస్తుల విక్రయముపై తరుగుదల అనుమతింపబడలేదో ఆ మూలధనపు ఆస్తుల విక్రయముపై వచ్చిన నష్టములుకానట్టి) మూలధనపు వ్యయములు మరియు మూల ధనపు నష్టములు. | | | |
| | (ii) భారతదేశము వెలుపలనున్న ఏదేని వర్తకములో కలిగిన నష్టములు. | | | |
| | (ఈ) విదేశీ బ్యాంకింగు కంపెనీ విషయ ములో భారతీయ వర్తకమునకు కేటాయింప దగిన ప్రధాన కార్యాలయపు అనుపాతిక పరిపాలనా (ఓవరు హెడ్డు) వ్యయములు. | | | పాదటిప్పణి (3) చూడుము. |
| | (యఫ్) అదివరకటి లెక్క సంవత్సరము లకు అధికముగా చెల్లింపబడిన ఏదేని ప్రత్యక్ష పన్నును మరియు అదివరకటి లెక్క సంవత్సరములో బోనసుకు లేక అభివృద్ధి రిబేటుకు సంబంధించి అధిక కేటాయింపు ఏదేని ఉన్నచో అది తిరిగి వ్రాయబడినచో దానిని వాపసు చేయుట. | | | పాదటిప్పణి (2) చూడుము. |
| | (జి) ప్రభుత్వముచే లేక తత్సమయమున అమలునందున్న ఏదేని శాసనము ద్వారా స్థాపించబడిన ఏదేని నిగమ నికాయముచే లేక బడ్జెటు అనుదానముల ద్వారా ఏదేని ఇతర ఏజెన్సీచే నిర్దిష్ట ప్రయోజనముల కొరకై నేరుగా గాని ఏదేని ఏజెన్సీ ద్వారా గాని ఈయబడిన నగదు సబ్సిడీ, ఏదేని ఉన్నచో మరియు అట్టి ప్రయోజనముల కొరకై ప్రత్యేకించవలసిన దాని యొక్క రాబడులు. | | | పాదటిప్పణి (2) చూడుము. |
| | పద్దు సంఖ్య 6 యొక్క మొత్తము - | రూ. | | |

| (1) | (2) | (3) | (4) | (5) |
|---|---|---|---|---|
| | | రూ. | రూ. | |
| 7. | బోనసు ప్రయోజనముల కొరకు స్థూల లాభములు (పద్దు సంఖ్య 5 నుండి పద్దు సంఖ్య 6 తీసివేయవలెను) తీసివేయగా వచ్చినది | రూ. | | |

విశదీకరణ:- పద్దు 3 యొక్క ఉపపద్దు (బి)లో "ఆమోదిత గ్రాట్యుటీ నిధి"కి ఆదాయపు పన్ను చట్టములోని 2వ పరిచ్ఛేదపు ఖండము (5)లో ఏ అర్థము ఈయ బడినదో ఆ అర్థమునే కలిగియుండును.

పాదటిప్పణిలు:-

(1) లాభనష్టముల లెక్కకు ప్రభారము చేయబడినవో మరియు అంతమేరకు.
(2) లాభనష్టముల లెక్కకు జమచేయబడినవో మరియు అంతమేరకు.
(3) సంచిత లాభనష్టముల లెక్క ప్రకారము ప్రపంచ స్థూల మొత్తం లాభమునకు భారత స్థూల లాభము (పద్దు 7) అనుపాతములో, పై పద్దు సంఖ్య 2లో సర్దుబాటు చేయబడినట్లుగ మాత్రమే.

రెండవ అనుసూచి

(పరిచ్ఛేదము 4 (బి) చూడుము)

స్థూల లాభముల సంగణన

......తో అంతమగు లెక్క సంవత్సరము

| పద్దు సంఖ్య | వివరములు | ఉపపద్దుల యొక్క మొత్తము | ముఖ్య పద్దుల యొక్క మొత్తము | రిమార్కులు |
|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) |
| | | రూ. | రూ. | |
| 1. | లాభనష్టముల లెక్క ప్రకారముగా నికర లాభము: | | | |
| 2. | ఈ క్రింది వాటి కొరకు వెనుక కేటాయించిన మొత్తమును కలుపవలెను: | | | |
| | (ఎ) ఉద్యోగులకు బోనసు.... | | | |
| | (బి) తరుగుదల..... | | | |
| | (సి) అదివరకటి లెక్క సంవత్సరములకు చేసిన కేటాయింపు (ఏదేని ఉన్నచో) దానితో సహా ప్రత్యక్ష పన్నులు. | | | |
| | (డి) అభివృద్ధి రిబేటు/పెట్టుబడి బత్తెము/ అభివృద్ధి బత్తెపు ప్రత్యేకింపులు. | | | పాదటిప్పణి (1) చూడుము. |

| (1) | (2) | (3) | (4) | (5) |
|---|---|---|---|---|
| | | రూ. | రూ. | |
| | (ఈ) ఏవేని ఇతర ప్రత్యేకింపులు | | | పాదటిప్పణి (1) చూడుము. |
| | పద్దు సంఖ్య 2 యొక్క మొత్తము | రూ. | | (పేజీ 30లో) |
| 3. | ఈ క్రింది వాటిని కూడ వెనుక మొత్తమునకు కలుపవలెను. | | | |
| | (ఎ) అదివరకటి లెక్క సంవత్సరముల విషయములో ఉద్యోగులకు చెల్లింపబడిన బోనసు. | | | పాదటిప్పణి (1) చూడుము. (పేజీ 30లో) |
| | (ఎఎ) (i) ఆమోదిత గ్రాట్యుటీ నిధికి చెల్లింపబడిన లేక చెల్లించుటకై ఏర్పాటు చేయబడిన మొత్తము ఏదేని ఉన్నయెడల, ఆ మొత్తము. | | | |
| | (ii) ఉద్యోగులకు వారి పదవీ విరమణానంతరము గాని ఏ కారణము వలననైనను గాని వారి ఉద్యోగము సమాప్తమైన మీదట వారికి వాస్తవముగ చెల్లింపబడిన మొత్తము యొక్క— | | | |
| | సగటుకు మించి, ఉద్యోగులకు చెల్లింపబడిన లేక చెల్లింపబడుటకు ఏర్పాటు చేయబడిన గ్రాట్యుటీ విషయమున ఖాతా ఖర్చు పద్దు క్రింద లెక్క వ్రాయబడిన మొత్తము | | | |
| | (బి) ఆదాయపు పన్ను కొరకు స్వీకార యోగ్యమైన మొత్తమునకు మించిన విరాళములు. | | | |
| | (సి) లెక్క సంవత్సరములో ఆదాయపు పన్ను చట్టము యొక్క 280–డి పరిచ్ఛేదపు నిబంధనల క్రింద రావలసిన ఏదేని వార్షికము లేక చెల్లించిన ఏదేని వార్షికము యొక్క తగ్గింపు విలువ. | | | |

J-6-8

| (1) | (2) | (3) | (4) | (5) |
|---|---|---|---|---|
| | | రూ. | రూ. | |
| | (డి) (ప్రత్యక్ష పన్నులకు సంబంధించి తత్సమయమున అమలునందున్న ఏదేని శాసనము క్రింద పట్టుకొనుటకు అనుమతింపబడినట్టి వైజ్ఞానిక పరిశోధనలపై మూలధనపు వ్యయము కానట్టి) మూలధనపు వ్యయము మరియు (ఆదాయపు పన్ను లేక వ్యవసాయ ఆదాయపు పన్ను కొరకు ఏ మూలధనపు ఆస్తుల విక్రయముపై తరుగుదల అనుమతింపబడినదో ఆ మూలధనపు ఆస్తుల విక్రయముపై వచ్చిన నష్టములు. కానట్టి) మూలధనపు నష్టములు. | | | పాదటిప్పణి (1) చూడుము. (పేజీ 30లో) |
| | (ఈ) భారతదేశము వెలుపలనున్న ఏదేని వర్తకములో కలిగిన నష్టములు లేక దానికి సంబంధించిన వ్యయములు. | | | |
| | పద్దు సంఖ్య 3 యొక్క మొత్తము | రూ. | | |
| 4. | ఈ క్రిందివి కాకుండా ప్రత్యేకింపులకు నేరుగా జమచేయబడిన ఆదాయము, లాభములు లేక అధిలాభములు (ఏవేని ఉన్నచో) అవి కూడా కలుపవలెను— | | | |
| | (i) (ఏ మూలధనపు ఆస్తుల విక్రయముపై ఆదాయపు పన్ను లేక వ్యవసాయ ఆదాయపు పన్ను కొరకు తరుగుదల అనుమతింపబడలేదో ఆ మూలధనపు ఆస్తుల విక్రయముపై వచ్చిన లాభములతో సహా) మూలధనపు రాబడులు మరియు మూలధనపు లాభములు. | | | |
| | (ii) భారతదేశము వెలుపలనున్న ఏదేని వర్తకములో వచ్చిన లాభములు మరియు దానికి సంబంధించిన రాబడులు. | | | |
| | (iii) భారతదేశము వెలుపలపెట్టిన పెట్టుబడుల నుండి వచ్చిన విదేశీ సంస్థల ఆదాయము. | | | |
| | పద్దు సంఖ్య 4 యొక్క నికర మొత్తము | రూ. | | |
| 5. | పద్దు సంఖ్యలు 1,2,3 మరియు 4 యొక్క మొత్తము | రూ. | | |

| (1) | (2) | (3) | (4) | (5) |
| --- | --- | --- | --- | --- |
| | | రూ. | రూ. | |
| 6. | పట్టుకొనుట. | | | |
| | (ఎ) (ఆదాయపు [illegible] లేక వ్యవసాయ ఆదాయపు పన్నుకొరకు ఏ ఆస్తుల విక్రయముపై తరుగుదల అనుమతింపబడినదో ఆ ఆస్తుల విక్రయముపై వచ్చిన లాభములు కానట్టి) మూలధనపు రాబడులు మరియు మూలధనపు లాభములు. | | | పాదటిప్పణి (2) చూడుము. (పేజీ 30లో) |
| | (బి) భారతదేశము వెలుపలనున్న ఏదేని వర్తకములో వచ్చిన లాభములు మరియు దానికి సంబంధించిన రాబడులు | | | పాదటిప్పణి (2) చూడుము. (పేజీ 30లో) |
| | (సి) భారతదేశము వెలుపల పెట్టుబడుల నుండి వచ్చిన విదేశీ సంస్థల ఆదాయము | | | పాదటిప్పణి (2) చూడుము. (పేజీ 30లో) |
| | (డి) ఈ క్రిందివి కాకుండ ప్రత్యేకింపులకు నేరుగా ఖాతా ఖర్చు పద్దుక్రింద లెక్క వ్రాయబడిన వ్యయము లేక నష్టములు (ఏవేని ఉన్నచో) | | | |
| | (i) ఆదాయపు పన్ను లేక వ్యవసాయ ఆదాయపు పన్నుకొరకు ఏ మూలధనపు ఆస్తుల విక్రయముపై తరుగుదల అనుమతింపబడలేదో ఆ మూలధనపు ఆస్తుల విక్రయముపై వచ్చిన నష్టములు కానట్టి మూలధనపు వ్యయములు మరియు మూలధనపు నష్టములు. | | | |
| | (ii) భారతదేశము వెలుపలనున్న ఏదేని వర్తకములో కలిగిన నష్టములు. | | | |
| | (ఈ) విదేశ సంస్థల విషయములో భారతీయ వర్తకమునకు కేటాయింపదగిన ప్రధాన కార్యాలయపు (అనుపాతిక పరిపాలనా ఓవరు హెడ్డు) వ్యయములు. | | | పాదటిప్పణి (3) చూడుము. (పేజీ 30లో) |
| | (యఫ్) ఇదివరకటి లెక్క సంవత్సరములకు చెల్లింపబడిన ఏదేని ప్రత్యక్ష పన్నును మరియు అదివరకటి లెక్క సంవత్సరములో టోనసుకు, తరగుదలకు పన్ను విధింపుకు లేక అభివృద్ధి రిబేటు లేక అభివృద్ధి బత్తెమునకు సంబంధించి జరిగిన అధిక కేటాయింపు ఏదేని ఉన్నచో, అది తిరిగి వ్రాయబడినచో, దానిని వాపసు చేయుట. | | | పాదటిప్పణి (2) చూడుము. (పేజీ 30లో) |

| (1) | (2) | (3) | (4) | (5) |
|---|---|---|---|---|
| | | రూ. | రూ. | |
| | (డి) ప్రభుత్వముచే, లేక తత్సమయమున అమలునందున్న ఏదేని శాసనము ద్వారా స్థాపింపబడిన ఏదేని నిగమ నికాయముచే లేక బడ్జెటు అనుదానముల ద్వారా ఏదేని ఇతర ఏజెన్సీచే నిర్దిష్ట ప్రయోజనముల కొరకై నేరుగాగాని ఏదేని ఏజెన్సీ ద్వారా గాని ఈయబడిన నగదు సబ్సిడీ, ఏదేని ఉన్నచో మరియు అట్టి ప్రయోజనముల కొరకై ప్రత్యేకించవలసిన దాని యొక్క రాబడులు. | | | |
| | పద్దు సంఖ్య 6 యొక్క మొత్తము | రూ. | | |
| 7. | బోనసు కొరకు స్థూల లాభములు (పద్దు సంఖ్య 5 నుండి పద్దు సంఖ్య 6 తీసివేయగా వచ్చినది) | రూ. | | |

విశదీకరణ:- పద్దు 3 యొక్క ఉపపద్దు (ఎ)లో "ఆమోదిత గ్రాట్యుటీ నిధి"కి ఆదాయపు పన్ను చట్టములోని 2వ పరిచ్ఛేదపు ఖండము (5)లో ఏ అర్థము ఈయబడినదో ఆ అర్థమునే కలిగియుండును.

పాదటిప్పణిలు:-(1) లాభనష్టముల లెక్కకు ప్రభారము వేయబడినచో మరియు అంతమేరకు.

(2) లాభనష్టముల లెక్కకు జమచేయబడినచో మరియు అంతమేరకు.

(3) (సంచిత లాభ నష్టముల లెక్క ప్రకారము) ప్రపంచ స్థూల లాభమునకు భారతీయ స్థూల లాభము (పద్దు సంఖ్య 7) అనుపాతములో పద్దు 2లో సర్దుబాటు చేయబడినట్లుగ మాత్రమే.

## మూడవ అనుసూచి

(పరిచ్ఛేదము 6(డి) చూడుము)

| పద్దు సంఖ్య | నియామకుని వర్గము | అదనముగ పట్టుకొనవలసిన ప్కైకములు |
|---|---|---|
| (1) | (2) | (3) |
| 1. | ఒక బ్యాంకింగు కంపెనీ కానటువంటి కంపెనీ. | (i) లెక్కసంవత్సరమునకు చెల్లింపదగిన లాభాంశపు వాస్తవమ్కైన రేటు చొప్పున లెక్కవేయబడి ప్రిఫరెన్సు వాటా మూలధనముపై చెల్లింపదగినట్టి లాభాంశములు;<br><br>(ii) లెక్క సంవత్సరము ప్రారంభమున ఉన్నట్లుగ చెల్లింపబడిన ఈక్విటీ వాటా మూలధనములో 8·5 శాతము;<br><br>(iii) అదివరకటి లెక్క సంవత్సరము నుండి ఉతారెక్కించబడిన ఏవేని లాభములతోసహా లెక్క సంవత్సరము ప్రారంభమున ఉన్నట్లుగ బ్యాలెన్సు షీటులో చూపబడిన ప్రత్యేకింపు (రిజర్వు)లలో 6 శాతము:<br><br>అయితే నియామకుడు కంపెనీల చట్టము, 1956, 591వ పరిచ్ఛేదపు భావపరిధిలో విదేశీ కంపెనీ అయినప్పుడు ఈ పద్దు క్రింద పట్టుకొనబడవలసిన మొత్తము, భారత దేశములో అ కంపెనీ యొక్క నికర స్థిర సంపత్తులు మరియు ప్రస్తుతపు సంపత్తుల మొత్తంలో భారత దేశములో (ప్రధాన కార్యాలయముచే ఈయబడిన ఏదేని అడ్వాన్సుకు గాని లేక అన్యథాగాని కంపెనీచే ప్రధాన కార్యాలయమునకు చెల్లింపదగినట్లు చూపబడిన ఏదేని మొత్తము లేక దాని ప్రధాన కార్యాలయమునకు కంపెనీచే చెల్లింపబడిన ఏదేని వడ్డీకానట్టి) ప్రస్తుతపు దాయిత్వముల మొత్తము పట్టుకొనిన పిమ్మట 8·5 శాతముగా ఉండవలెను. |
| 2. | బ్యాంకింగు కంపెనీ | (i) లెక్క సంవత్సరమునకు చెల్లింపదగిన లాభాంశము ఆ రేటు చొప్పున లెక్కవేయబడి, ప్రిఫరెన్సు వాటా మూలధనముపై చెల్లింపదగినట్టి లాభాంశములు;<br><br>(ii) లెక్క సంవత్సరము ప్రారంభమున ఉన్నట్లుగ చెల్లింపబడిన ఈక్విటీ వాటా మూలధనములో 7·5 శాతము;<br><br>(iii) అదివరకటి లెక్క సంవత్సరము నుండి ఉతారెక్కించబడిన ఏవేని లాభములతోసహా లెక్క సంవత్సరము ప్రారంభమున ఉన్నట్లుగ బ్యాలెన్సు షీటులో చూపబడిన ప్రత్యేకింపు (రిజర్వు)లలో 5 శాతము; |

| (1) | (2) | (3) |
|---|---|---|

(iv) ఏదేని హెచ్చితము అది, లెక్క సంవత్సరము విషయములో దానిచే ఈ క్రింది వాటికి బదిలీ చేయబడినచో-

1949 లోని 10· (ఎ) బ్యాంకింగు రెగ్యులేషను చట్టము, 1949 లోని 17వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1) క్రింద ప్రత్యేకించిన బడిన నిధి, లేక

(బి) భారత రిజర్వు బ్యాంకుచే ఈయబడిన ఏదేని ఆదేశము లేక సూచన ప్రకారము భారతదేశములోని ఏదేని ప్రత్యేకింపులకు,

ఏది ఎక్కువో అది:

1956 లోని 1· అయితే బ్యాంకింగు కంపెనీ, కంపెనీల చట్టము, 1956 యొక్క 591వ పరిచ్ఛేదపు భావములో విదేశీ కంపెనీ అయినప్పుడు ఈ పద్దు క్రింద పెట్టుకొనబడవలసిన మొత్తము క్రింది వాటి వెరసి మొత్తము అయియుండవలెను-

(i) విదేశీ కంపెనీ యొక్క ప్రపంచ కార్యవ్యవహార నిధుల మొత్తముగా కలిగియున్న భారతదేశములోని ఆ కంపెనీ యొక్క కార్యవ్యవహారపు నిధుల మొత్తము, ప్రిఫరెన్స్ వాటా మూలధనముగా కలిగియున్నట్టి మొత్తముపై చెల్లింప దగిన లాభాంశముల రేటు చొప్పున లెక్క సంవత్సరమునకు దాని యొక్క ప్రిఫరెన్సు వాటాదారులకు చెల్లింపదగు లాభాంశములు·

(ii) విదేశీ కంపెనీయొక్క ప్రపంచ కార్యవ్యవహార నిధుల మొత్తముగా కలిగియున్న భారతదేశములో ఆ కంపెనీ యొక్క కార్యవ్యవహారపు నిధుల మొత్తముగా చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనపు మొత్తమునకు అదే అనుపాత ములో కలిగియున్నట్టి మొత్తములో 7·5 శాతము·

(iii) విదేశీ కంపెనీ యొక్క ప్రపంచ కార్యవ్యవహార నిధుల మొత్తముగా కలిగియున్న భారతదేశములోని ఆ కంపెనీ యొక్క కార్య వ్యవహారపు నిధుల మొత్తముగా ప్రకటింపబడిన ప్రత్యేకింపుల మొత్తమునకు అదే అనుపాత ములో కలిగియున్నట్టి మొత్తము 5 శాతము·

(iv) ఏదేని హెచ్చికము అది లెక్క సంవత్సరము విషయములో బ్యాంకింగు రెగ్యులేషన్ చట్టము, 1949 యొక్క 11వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (2) లోని

1949 లోని 10· ఖండము (బి) యొక్క ఉపఖండము (ii) క్రింద దానిచే డిపాజిటు చేయబడినచో, పైన పేర్కొనబడిన నిబంధనల క్రింద అట్లు డిపాజిటుచేయవలసిన మొత్తమునకు మించిన హెచ్చికము·

| (1) | (2) | (3) |
|---|---|---|
| 3. | కార్పొరేషను | (i) లెక్క సంవత్సరము ప్రారంభమున ఉన్నట్లుగ చెల్లింపబడిన మూలధనములో 8.5 శాతము;<br><br>(ii) అదివరకటి సంవత్సరము నుండి ఉతారెక్కించబడిన ఏవేని లాభములతోసహా, లెక్క సంవత్సరము ప్రారంభమున ఉన్నట్లుగ దాని బ్యాలెన్సు షీటులో చూపబడిన ప్రత్యేకింపుల (రిజర్వులు) ఏవేని ఉన్నయెడల, వాటిలో 6 శాతము. |
| 4. | సహకార సంఘము | (i) లెక్క సంవత్సరము ప్రారంభమున దాని లెక్కల పుస్తకముల నుండి చూపబడినట్లుగ, దాని స్థాపనలో అట్టి సంఘము పెట్టుబడి పెట్టిన మూలధనములో 8.5 శాతము;<br><br>(ii) తత్సమయమున అమలునందున్న సహకార సంఘములకు సంబంధించి ఏదేని శాసనము క్రింద (ప్రత్యేక రిజర్వు) నిధికిగాను లెక్క సంవత్సరము విషయములో ఉతారెక్కించబడినట్టి ఏదేని పైకము; |
| 5. | పైన చెప్పబడిన వర్గములలో దేని క్రిందకును రాని ఎవరేని ఇతర నియామకుడు. | లెక్క సంవత్సరము ప్రారంభమున అతని లెక్క పుస్తకములో చూపబడినట్లుగ స్థాపనలో అతడు పెట్టుబడి పెట్టిన మూలధనములో 8.5 శాతము;<br><br>అయితే, అట్టి నియామకుడు ఆదాయపు పన్ను చట్టము యొక్క అధ్యాయము XXIIఎ వర్తించునట్టి వ్యక్తియైనచో ఆ అధ్యాయము యొక్క నిబంధనల క్రింద ఆ లెక్క సంవత్సరములో అతడు చెల్లింపదగిన వార్షిక డిపాజిటు కూడ పట్టుకొనవలెను:<br><br>అంతేకాక, అట్టి నియామకుడు ఫర్మ అయినచో స్థాపన యొక్క కార్యకలాపముల నిర్వహణలో పాల్గొను భాగస్వాములందరికి ప్రతిమూల్యము రూపేణ 6వ పరిచ్ఛేదము యొక్క ఖండము (ఎ) యొక్క నిబంధనల ననుసరించి, తరుగుదలను పట్టుకొనిన పిమ్మట ఆ లెక్క సంవత్సరము విషయములో స్థాపన నుండి అతడు పొందిన మొత్తము స్థూల లాభముల నుండి 25 శాతమునకు సమానమైన మొత్తమును కూడ పట్టుకొనవలెను. అయితే భాగస్వామ్యపు కరారులో వాగ్రూపముగ గాని లిఖితపూర్వకముగ గాని ఎవరేని అట్టి భాగస్వామికి పారితోషికము చెల్లింపు కొరకు నిబంధన ఉన్నచో, మరియు,-<br><br>(i) అట్టి భాగస్వాములందరికి చెల్లింపదగిన మొత్తము ప్రతిమూల్యము, సదరు 25 శాతముకన్న తక్కువ ఉన్నచో, అట్టి ప్రతియొక భాగస్వామికి నలుబది ఎనిమిది వేల రూపాయల గరిష్ఠ మొత్తమునకు లోబడి చెల్లింపదగిన మొత్తము; |

| (1) | (2) | (3) |
|---|---|---|
| | | (ii). అట్టి భాగస్వాములందరికి చెల్లింపదగిన మొత్తము సదరు 25 శాతముకన్న ఎక్కువ ఉన్నచో, అట్టి శాతము లేక అట్టి ప్రతియొక భాగస్వామికి నలుబది ఎనిమిది వేల రూపాయల రేటు చొప్పున లెక్కవేయబడిన మొత్తము రెంటిలో ఏది తక్కువ అయినచో ఆ మొత్తమును ఈ నిబంధన క్రింద పట్టుకొనవలెను: |
| | | అంతేకాక, అట్టి నియామకుడు ఒక వ్యక్తిగాని, అవిభక్త హిందూ కుటుంబముగాని అయినయెడల- |
| | | (i) లెక్క సంవత్సరము విషయములో 6వ పరిచ్ఛేదపు ఖండము (ఎ) లోని నిబంధనల ననుసరించి తరుగుదల పట్టుకొనబడిన పిమ్మట స్థాపన నుండి నియామకుడు పొందిన స్థూల లాభములలో 25 శాతమునకు సమానమైన మొత్తము; లేక |
| | | (ii) నలుబది ఎనిమిది వేల రూపాయలు అట్టి నియామకునకు ప్రతిమూల్యము రూపేణా, రెండింటిలో ఏది తక్కువైనచో ఆ మొత్తము పట్టుకొనవలెను. |
| 6. | పద్దు 1 లేక పద్దు 3 లేక పద్దు 4 లేక పద్దు 5 క్రిందకు వచ్చు ఎవరేని నియామకుడు మరియు విద్యుచ్ఛక్తి (సరఫరా) చట్టము, 1948 యొక్క భావపరిధిలో లైసెన్సుదారు. | పైన చెప్పబడిన పద్దులలో దేని క్రిందనైనను పట్టుకొనబడిన పైకమునకు అదనముగ, ఆ చట్టమునకు గల ఆరవ అనుసూచి క్రింద ప్రత్యేకింపునకు ఆ లెక్క సంవత్సరము విషయమున లైసెన్సుపొందిన వ్యక్తిచే వినియోజనము చేయబడుటకై కోరబడినట్టి పైకమును కూడ పట్టుకొనవలెను. |

1948 లోని 54.

విశదీకరణ:- పద్దు 1 (iii), 2 (ii), మరియు 3 (ii) కు ఎదురుగ గడి (3)లో వచ్చు "ప్రత్యేకింపు (రిజర్వు)" అను పదములో ఈ క్రింది ప్రయోజనముల కొరకై ప్రత్యేకించబడిన ఏదేని మొత్తము చేరియుండదు.

(i) బ్యాలెన్సు షీటు ప్రకారము చెల్లింపదగియుండెడి ఏదేని ప్రత్యక్ష పన్ను చెల్లింపు;

(ii) 6వ పరిచ్ఛేదపు ఖండము (ఎ)లోని నిబంధనల ననుసరించి అనుమతింపదగిన ఏదేని తరుగుదలను భరించుటకు;

(iii) ప్రఖ్యానించబడిన లాభాంశముల చెల్లింపు.

కాని ఆ పదమునందు ఈ క్రిందివి చేరియుండును-

(ఎ) ఈ విశదీకరణ యొక్క ఖండము (i) లో నిర్దేశింపబడిన మొత్తమునకు మించి, ఏదేని ప్రత్యక్ష పన్ను చెల్లింపు ప్రయోజనమునకై నిర్దేశింపబడినట్లు వేరుగా ఉంచబడిన ఏదేని మొత్తము; మరియు

(బి) 6వ పరిచ్ఛేదపు ఖండము (ఎ)లోని నిబంధనల ననుసరించి అనుమతింప

## నాలుగవ అనుసూచి

(పరిచ్ఛేదములు 15 మరియు 16 చూడుము)

ఈ అనుసూచిలో ఉద్యోగులందరికి చెల్లించవలసిన వార్షిక జీతము లేక వేతనము యొక్క 8·33 శాతమునకు సమానమైన బోనసు మొత్తము డబ్బు రూపాయలు 1,04,167గా భావించబడినది. తదనుసారముగా, హక్కుకలిగియున్న ఉద్యోగులందరికి ఇరువది శాతము చెల్లించవలసిన గరిష్ఠ బోనసు రూపాయలు 2,50,000 ఉండును.

| సంవత్సరము | బోనసుగా నేటా యించుటకు ఉపలభ్యమైన మిగులులో సందర్భానుసారముగ అరువది శాతము లేక అరువది ఏడు శాతమునకు సమానమైన మొత్తము | బోనసుగా చెల్లింపదగిన మొత్తము | ఉతారెక్కించబడిన సంవత్సరమునకు ప్రత్యేకించబడినది లేక ముజరా చేయబడినది. | ఉతారెక్కించిన మొత్తము ప్రత్యేకించి ఉంచబడిన లేక ముజరా చేయబడిన మొత్తము. |
|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) |
| | రూ. లు | రూ. లు | రూ. లు | (సంవత్సరము) యొక్క రూ. లు |
| 1. | 1,04,167 | 1,04,167** | లేదు | లేదు |
| 2. | 6,35,000 | 2,50,000* | ప్రత్యేకించబడినది 2,50,000* | ప్రత్యేకించబడినది 2,50,000 (2) |
| 3. | 2,20,000 | 2,50,000* (2వ సంవత్సరము నుండి 30,000 లతో సహా) | లేదు | ప్రత్యేకించబడినది 2,20,000 (2) |
| 4. | 3,75,000 | 2,50,000* | ప్రత్యేకించబడినది 1,25,000 | ప్రత్యేకించబడినది 2,20,000 (2) 1,25,000 (4) |
| 5. | 1,40,000 | 2,50,000* (2వ సంవత్సరము నుండి 1,10,000 లతో సహా) | లేదు | ప్రత్యేకించబడినది 1,10,000 (2) 1,25,000 (4) |
| 6. | 3,10,000 | 2,50,000* | ప్రత్యేకించబడినది 60,000 | ప్రత్యేకించబడినది లేదు (2) 1,25,000 (4) 60,000 (6) |

| (1) | (2) | (3) | (4) | (5) |
|---|---|---|---|---|
| 7. | 1,00,000 | 2,50,000* (4వ సంవత్సరము నుండి 1,25,000 మరియు 6వ సంవత్సరము నుండి 25,000 లతో సహా) | లేదు | ప్రత్యేకించబడినది 35,000 (6) |
| 8. | లేదు (నష్టమువలన) | 1,04,167** (6వ సంవత్సరము నుండి 35,000 లతో సహా) | ముజరా చేయబడినది 69,167 | ముజరా చేయబడినది 69,167 (8) |
| 9. | 10,000 | 1,04,167** | ముజరా చేయబడినది 94,167 | ముజరా చేయబడినది 69,167 (8) 94,167 (9) |
| 10. | 2,15,000 | 1,04,167** (8వ సంవత్సరము నుండి 69,167 మరియు 9వ సంవత్సరము నుండి 41,666 ముజరా చేయబడిన తరువాత) | లేదు | ముజరా చేయబడినది 52,501 (9) |

<u>నోటు</u>:-

** కనీసము
* గరిష్టము
* 2వ సంవత్సరము నుండి ప్రత్యేకించబడిన మిగులు రూపాయలు 1,10,000 వ్యపగతమగును.

*****